## హరీష్ రావువి పగటి కలలు

హైదరాబాద్: ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇది బ్లాక్ మెయిల్ రాజకీయమని మండిపడ్డారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలా? వద్దా? ఆయన చెప్పాలన్నారు. 'ఇలా చేస్తే పెట్టుబడులు రావు. పక్క రాష్ట్రాలకు వెళ్తాయి. ఫ్యూచర్ సిటీలో కాలుష్యకారక పరిశ్రమలు ఉండవు. దాన్ని రద్దు చేస్తామనడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని బీఆర్ఎస్ అడ్డుకుంటోందని మంత్రి ఆరోపించారు. ఆ పార్టీ బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలకు యత్నిస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటిరోజు నుంచే బీఆర్ఎస్ నేతలు విమర్శలే ప్రధాన అంశంగా ముందు కెళ్తున్నారని తెలిపారు. జంట నగరాలకు సంబంధించిన మెట్రోను విస్తరించాలనుకుంటే అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ పార్టీ నేతలపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు చీప్ పాలిటిక్స్.. బ్లాక్ మెయిల్ పాలిటిక్స్ చేయొద్దని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్కడ అభివృద్ధి చేస్తే అక్కడ ఆపుతామంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలు కోరుకున్నది తప్పకుండా చేసి తీరుతామన్నారు. వేలాది కోట్లు పెడతామని మల్టీ నేషనల్ కంపెనీలు వస్తున్నాయని.. ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామంటే పెట్టుబడిదారులు భయపడరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ తెచ్చిన మెట్రోనే ముందుకు సాగిందని మంత్రి తెలిపారు. తాము ఎన్ని కిలోమీటర్లు తెచ్చామో అన్ని కిలోమీటర్లు మాత్రమే మెట్రో వచ్చిందని చెప్పారు. మెట్రోను విస్తరిద్దామంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. పెరిగిన జనాభాకి అనుగుణంగా మెట్రో విస్తరించకూడదా అని ప్రశ్నించారు. అధికారంలోకి వస్తామని మాజీ మంత్రి హరీశ్ రావు పగటి కలలు కంటున్నారని విమర్శించారు. అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని.. అయినా ఆ పార్టీ నేతల బుద్ధి మారడం లేదని వ్యాఖ్యానించారు. నగరాన్ని విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోందని మంత్రి తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇతర నగరాల అభివృద్ధిపై అధ్యయనం చేశామన్నారు. రాబోయే తరాలకు ఉపయోగపడే కార్యాచరణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికే బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. ఓటమితో ఎదురైన నిరాశ నుంచి ఇప్పటికీ బయటకి రాలేకపోతున్నారన్నారు. బుల్లెట్ ట్రైన్ తెస్తామంటే.. ఎందుకని బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వొద్దా అని అన్నారు. స్వార్థ రాజకీయాలే తమకి ముఖ్యమని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు విరుచుకుపట్టారు.

## యువత ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి

హైదరాబాద్:దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో జరిగిన రోజ్‌గార్ మేళాలో 51 వేల మందికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. యువత స్వయం సమృద్ధి సాధించి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. శనివారం నాడు బోయిగూడలోని రైల్ కళారంగ్‌లో జరిగిన 19వ రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈరోజు 220 మంది కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్నారన్నారు. 2022లో దీపావళి రోజున మొదలైన రోజ్‌గార్ మేళా ద్వారా ఇప్పటివరకు 12.5 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని వెల్లడించారు. ఇది కేవలం ఉద్యోగాల కార్యక్రమం కాదని, యువత భవిష్యత్తు కోసం మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన పెద్ద మిషన్ అని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ కంపెనీల్లో కూడా కోట్ల సంఖ్యలో ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. స్టార్టప్స్, యూనికార్న్ వల్ల యువత ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వచ్చిందని కేంద్రమంత్రి అన్నారు. రోడ్లు, ఎయిర్‌పోర్టులు, రైల్వేలు, మెట్రోలు, ఇండస్ట్రియల్ కారిడార్లు వంటి ప్రాజెక్టులతో భారీగా ఉపాధి పెరుగుతోందన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రూ.12 లక్షల కోట్ల ఇన్‌ఫ్రా పనులు జరుగుతున్నాయని వివరించారు. ప్రతి లక్ష కోట్ల పెట్టుబడికి 14 నుంచి 15 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. యువతను మోదీ 'వికసిత భారతానికి సూపర్ హీరోలు'గా చూస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కోట్ల మంది యువతకు శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. గ్రామీణ యువతకు కూడా ఏఐ, ఎని వంటి ఆధునిక టెక్నాలజీని మాతృభాషలో నేర్పిస్తున్నామని తెలిపారు.

భారత యువత ప్రపంచస్థాయిలో రాణిస్తోందని కిషన్ రెడ్డి అన్నారు. సెమీకండక్టర్లు, స్పేస్, డ్రోన్ టెక్నాలజీలో భారత్ ముందుకు వెళ్తోందన్నారు. చంద్రుడి దక్షిణ ధృవానికి ముందుగా చేరిన దేశం భారత్ అని చెప్పుకొచ్చారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో స్వదేశీ డ్రోన్లు శత్రు క్షిపణులను అడ్డుకున్నాయని అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత పాత్ర కీలకమన్నారు. యూనివర్సిటీలు, కాలేజీలు, పీఎం-శ్రీ స్కూల్స్ సంఖ్య పెంచామని తెలిపారు. భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని అన్నారు. 2014కు ముందు వందల స్టార్టప్స్ మాత్రమే ఉండగా, ఇప్పుడు 1.2 లక్షలకు పైగా ఉన్నాయన్నారు. మైనింగ్, బొగ్గు రంగాల్లో కూడా మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని యువతకు సూచించారు. మైనింగ్, ఇంజనీరింగ్ వంటి కోర్సులపై యువత దృష్టి సారించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచనలు చేశారు.?

### వరుసగా మూడోసారి పెట్రో ధరల పెంపు

**పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్ పై 91 పైసల వాయింపు**



న్యూఢిల్లీ: పెట్రోల్ డీజిల్ ధరలు వరుసగా మూడోసారి పెరిగాయి. శనివారం పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్ పై కేంద్ర ప్రభుత్వం 91 పైసలు పెంచింది. 10 రోజుల్లో ధరలు పెంచటం ఇది మూడోసారి. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు విషయంలో ఆయిల్ కంపెనీలు ఓ ప్యాట్రన్ ఫాలో అవుతున్నట్లు సోషల్ మీడియాలో జోరుగా చర్చ నడుస్తుంది. ఇప్పటి వరకు నాలుగు రోజులకు ఒకసారి పెంచటం జరిగింది. 15వ తేదీ తర్వాత 19.. ఆ తర్వాత 23వ తేదీ.. అంటే ధరల పెంపు మధ్య 4 రోజుల గ్యాప్ ఉండేలా చూసుకుంటున్నారు. ఇదే సమయంలో మరో ఆసక్తికరమైన అంశంపై సోషల్ మీడియాలో చర్చ నడుస్తుంది. గతంలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపును రాత్రి టైంలో అనౌన్స్ చేసేవాళ్లు.. రేపటి ఉదయం పత్రికల్లో ఆ వార్త వచ్చేసింది. ఇప్పుడు ఈ విధానం మారింది. అర్థరాత్రి తర్వాత.. తెల్లవారుజామున ధరల పెంపు ప్రకటన చేస్తున్నారు. ఉదయం ఆరు గంటల సమయంలోనే ఈ వార్త జనానికి తెలుస్తుంది. పెంచిన ధరలు ఈ ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయని ప్రకటిస్తున్నారు. పెట్రోల్, డీజిల్ రేట్లు పెంపు అనేది టీవీల్లో, సోషల్ మీడియాలో చూసి మాత్రమే జనం తెలుసుకుంటున్నారు.

## దేశంలో పెరుగుతున్న చిన్నారుల అదృశ్యం కేసులు



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా నానాటికీ పెరిగిపోతున్న చిన్నారుల అదృశ్యం కేసులపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం దేశంలో దాదాపు 47,000 మంది చిన్నారుల ఆచూకీ లభించకుండా పోయిందని, ప్రతి ఏటా ఈ బ్యాక్‌లాగ్ పెరుగుతుండటంపై తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చింది. ఈ వ్యవస్థాగత లోపాలను సరిదిద్దడానికి, అంతర్రాష్ట్ర మానవ అక్రమ రవాణా ముఠాల నెట్‌వర్క్‌ను ఛేదించడానికి సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. చిన్నారుల అదృశ్యం కేసులను కేవలం 'మిస్సింగ్' కేసులుగా కాకుండా, అంతర్రాష్ట్ర ముఠాల కిడ్నాప్ కోణంలోనే దర్యాప్తు చేయాలని స్పష్టం చేసింది. పోలీసుల వద్ద ఉన్న క్రిమినల్ ట్రాకింగ్ డేటాబేస్, చైల్డ్ వెల్ఫేర్ అథారిటీల వద్ద ఉన్న 'విశాల్ వాసిల్య' డేటాబేస్ మధ్య సమన్వయం లేకపోవడాన్ని కోర్టు తప్పుపట్టింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఐదు కీలక ఆదేశాలను జారీ చేసింది. దేశంలోని వివిధ సంస్థలు నిర్వహిస్తున్న చిన్నారుల డేటాబేస్‌లన్నింటినీ అనుసంధానం చేయాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖను కోర్టు ఆదేశించింది. దీనివల్ల పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు , జిల్లా బాలల రక్షణ విభాగాలు చైల్డ్ కేర్ హోమ్‌ల మధ్య సమాచారం రియల్ టైమ్‌లో షేర్ అవుతుంది. చాలా జిల్లాల్లో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశంలోని అన్ని ఓఊ÷ఒజలను తగిన అధికారాలు, మౌలిక సదుపాయాలతో 4 వారాల్లోగా పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఏదైనా చైల్డ్ మిస్సింగ్ కేసు నమోదైన వెంటనే.. అధికారులు ప్రాథమికంగా దానిని కిడ్నాప్ లేదా అపహరణగా భావించి దర్యాప్తు ప్రారంభించాలి. దీనివల్ల ప్రొసీజర్ ఆలస్యం కాకుండా దర్యాప్తులో సీరియస్‌నెస్ వస్తుందని కోర్టు పేర్కొంది. ఒకవేళ ఆ కేసులో హ్యూమన్ ట్రాఫికింగ్ అనుమానాలు ఉంటే.. నిబంధనల ప్రకారం 4 నెలలు వేచి చూడకుండా వెంటనే కేసును బదిలీ చేయాలని స్పష్టం చేసింది. రక్షించిన లేదా రికవరీ చేసిన చిన్నారులను సాధారణంగా 24 గంటల్లోగా వారి కుటుంబాలకు అప్పగించాలి. ఒకవేళ ఆ నిర్దిష్ట చైల్డ్ ట్రాఫికింగ్ లేదా దోపిడీ వెనుక కుటుంబ సభ్యుల ప్రమేయం ఉన్నట్లు అనుమానం వస్తే తప్ప, మిగిలిన సమయాల్లో తక్షణమే తల్లిదండ్రుల వద్దకు చేర్చాలి. కుటుంబ సభ్యులపై అనుమానం ఉంటే ఆ బాధ్యతను చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు చూసుకోవాలి. రక్షించిన ప్రతి బిడ్డకు ఒకే గుర్తింపు ఉండేలా చూసుకోవడం, భవిష్యత్తులో వారి ఆచూకీని సులభంగా పర్యవేక్షించడం కోసం అవసరమైన అధికారిక రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్ ప్రక్రియలను వేగవంతం చేయాలని డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్లను కోర్టు ఆదేశించింది. తద్వారా ఐడెంటిటీ డూప్లికేషన్‌ను నిరోధించవచ్చని పేర్కొంది.

2011 సెప్టెంబరులో చెన్నైలోని విరుగంబాక్కం పరిధిలో 'కవిత' అనే చిన్నారి అదృశ్యమైంది. స్థానిక పోలీసులు, సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు చేసినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులు ఈ కేసును ఆచూకీ లభించనిది గా పేర్కొంటూ క్లోజర్ రిపోర్ట్ ఇచ్చారు. దీనిపై తండ్రి జి. గణేశిష్ దాఖలు చేసిన పిటిషన్‌ను 2025 మార్చిలో మద్రాస్ హైకోర్టు తిరస్కరించింది. చిన్నారి 2011 లో మిస్ అయింది కావున, 2013 లో వచ్చిన హోం శాఖ యాంటీ-ట్రాఫికింగ్ గైడ్‌లైన్స్ దీనికి వర్తించవని హైకోర్టు పేర్కొంది.

ఈ తీర్పును సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. 'చిన్నారి ఆచూకీ లభించనంత కాలం, చైల్డ్ ప్రొటెక్షన్ గైడ్‌లైన్స్, యాంటీ-ట్రాఫికింగ్ ప్రొటోకాల్స్ అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది' అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసును సుమోటోగా స్వీకరించి, దేశవ్యాప్తంగా ఉన్న మిస్సింగ్ చిన్నారుల సమస్యపై ఈ సమగ్ర ఆదేశాలు జారీ చేసింది. ఇక, ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టుకు వాయిదా వేసింది. ఆ సమయంలోగా అన్ని రాష్ట్రాలు, అధికారులు దీనిపై నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

## గోదావరి పుష్కరాలకు వేయికోట్లు

హైదరాబాద్: వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో.. సంబంధిత పనులకు రూ.వెయ్యి కోట్ల కేటాయిస్తూ తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తొలి విడతగా రూ.300 కోట్ల మంజూరుకు పచ్చజెండా ఊపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, పాలు అందించాలని నిర్ణయించింది. అస్సాం రైఫిల్స్, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ సెంటర్ల ఏర్పాటుకు కరీంనగర్ జిల్లాను ఎంపిక చేసింది. కేసముద్రం ఫైర్‌స్టేషన్‌కు 18 పోస్టుల మంజూరుకు అంగీకారం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ శనివారం భేటీ అయ్యింది. రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై మంత్రిమండలి చర్చించింది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పాఠశాలలతో పాటు జూనియర్ కళాశాలల్లోనూ విద్యార్థులకు ఉదయం అల్పాహారం, పాలు అందించాలని మంత్రిమండలి నిర్ణయించింది. 2027 గోదావరి పుష్కరాల పనులకు రూ.1,000 కోట్లు కేటాయిస్తూ తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. తొలివిడతగా రూ.300 కోట్లు మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరోవైపు నిరుద్యోగ యువతకూ మంత్రిమండలి గుడ్ న్యూస్ చెప్పింది. కరీంనగర్ జిల్లా గంగాధరలోని డిగ్రీ కళాశాలలో నియామకాలకు పచ్చజెండా ఊపింది. 20 రెగ్యులర్ టీచింగ్ పోస్టులు, 6 నాన్ టీచింగ్ పోస్టులు, అవుట్ సోర్సింగ్ పద్ధతిన మరో 3 పోస్టుల మంజూరుకు ఆమోదం తెలిపింది. మహబూబాబాద్ జిల్లా కె.సముద్రం అగ్నిమాపక కేంద్రానికి సంబంధించి 18 పోస్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.



### వందకోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా రూ.100 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. శనివారం ఉదయం యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం రేవంత్ శ్రీలక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.43.80 కోట్లతో నిర్మించనున్న వేద పాఠశాలకు రేవంత్ శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతితో కలిసి వేదపాఠశాలకు భూమిపూజ చేశారు. అనంతరం రూ.9.87 కోట్లతో కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండపం నిర్మాణానికి, రూ.1.41 కోట్లతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గం పై కప్పు నిర్మాణానికి, రూ.1.35 కోట్లతో నిర్మించనున్న రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణానికి, రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదన్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఉదయం ప్రత్యేక హెలికాప్టర్లో యాదగిరిగుట్ట పెద్దగుట్టపైకి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి.. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కలెక్టర్ అనురాగ్ జయంతి ఘన స్వాగతం పలికారు. సీఎంతో పాటు శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ వేంనరేందర్ రెడ్డి.. యాదాద్రికి చేరుకున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంప్రదాయ వేదపాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపది శ్రీశంకర విజయేంద్ర సర్వస్వతి స్వామి సమక్షంలో ఈ క్రతువు జరిగింది. రూ.43.79 కోట్లతో క్షేత్రంలోని పెద్దగుట్ట ఆలయ నగరి లేఅవుట్ వద్ద 15 ఎకరాల విస్తీర్ణంలో వేదపాఠశాల భవనం నిర్మించనున్నారు. వచ్చే రెండేళ్లలో నిర్మాణం పూర్తి చేసి తరగతులు ప్రారంభించనున్నారు.

## జగన్ కుటుంబ రాజకీయం అందరికీ తెలిసిందే

అమరావతి: గొడ్డలి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కొత్తగా తాను చాలా అమాయకుణ్ణి, అహింసావాదిని అంటూ మాట్లాడుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ చురకలు వేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ పూర్వీకుల చరిత్ర, ఆయన చరిత్ర ఏంటి అనేది ప్రపంచంలో అందరికీ తెలుసన్నారు. ఎన్ని దారుణాలు చేశారో, ఎన్ని హత్యలు చేశారో రాయలసీమలో ఏ గడపని అడిగినా చెప్తారని అన్నారు. రాజారెడ్డి రాజ్యాంగం గురించి ఎవరిని అడిగినా కథలు కథలుగా చెప్తారని వ్యాఖ్యానించారు. అటువంటి రాజారెడ్డి పోలికలు తనకొచ్చాయని చెప్పుకున్న వ్యక్తి జగన్ అంటూ దుయ్యబట్టారు. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు చేసిన అరాచకాలు కళ్లారా చూశామని మంత్రి అన్నారు.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అధికారాన్ని అడ్డంపెట్టుకుని.. తన వ్యాపారానికి అడ్డుగా ఉన్న ప్రతి ఒక్కరినీ హతమార్చారని జగన్‌పై మంత్రి ఆరోపణలు గుప్పించారు. పరిటాల రవితో సహా ఎంతోమందిని హత్య చేశారన్నారు. అమరనాథ్ గౌడ్, సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం విషయంలో ఏమైందో అందరికీ తెలుసన్నారు. 'తల్లిని తరిమేశాడు.. చెల్లిని ఆస్తి కోసం తరిమేశాడు.. అతని వ్యక్తిత్వం అలాంటిది' అంటూ వ్యాఖ్యానించారు. బాబాయ్ హత్య కేసుపై సీబీఐ వచ్చి ఎంక్వైరీ చేస్తుంటే.. తన పార్టీ ఎంపీని కాపాడేందుకు సీబీఐ అధికారులపైనే దాడి చేసి తరిమేశారని మండిపడ్డారు. వైఎస్ సునీత ఆవేదన కనిపించటం లేదా అని మంత్రి ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా చేసిన ఐదేళ్లలో బాబాయ్‌ను హత్య చేసిన వ్యక్తిని కనుక్కోలేకపోయారా అని నిలదీశారు. తప్పుదోవ పట్టిద్దామనుకుంటే నమ్మే స్థితిలో ఏపీ ప్రజలు లేరన్నారు. ఇప్పుడు ఆ 11 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని అన్నారు. 'ఈరోజు రాష్ట్రం సుభిక్షంగా ఉంది. పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. యువత హ్యాపీగా ఉంది. ఉద్యోగాలు వస్తున్నాయి. అభివృద్ధి, సంక్షేమం జరుగుతోందన్న ఆనందంలో ప్రజలు ఉన్నారు' అని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

## కర్నాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

**లారీని ఢీకొన్న క్రూజర్..ఐదుగురు దుర్మరణం**

బెంగళూరు: కర్ణాటకలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లాడ్లాపూర్ సమీపంలో చోటుచేసుకున్న ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. వేగంగా వెళ్తున్న క్రూజర్ వాహనం ముందున్న లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... లాడ్లాపూర్ దగ్గర లారీని క్రూజర్ వాహనం ఢీకొట్టడంతో ఐదుగురు మృతిచెందారని పోలీసులు తెలిపారు. ఘటనాస్థలంలోనే ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. మృతులను క్యాష్వార్, హుస్సేన్, అలీ, రసూల్, ఫాతిమాగా గుర్తించారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారని పోలీసులు వెల్లడించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సమీప ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో క్రూజర్ వాహనం పూర్తిగా దెబ్బతింది. ఈ ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఒక్కసారిగా కుటుంబంలోని ఐదుగురు మృతిచెందడంతో బంధువులు, స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు. వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఇటీవల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఘటన మరోసారి ఆందోళన కలిగిస్తోంది. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతివేగం ప్రాణాంతకమని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## వైఎస్ కుటుంబానిది రక్త చరిత్ర

**అమరావతి:** ఫ్యాక్షన్ రాజకీయాలకు బీజం వేసింది వైఎస్ కుటుంబం అయితే... జగన్ దాన్ని కొనసాగిస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఈ మేరకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పయ్యావులతీవ్రంగా విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పులివెందులలో వైఎస్ రాజారెడ్డి అకృత్యాలను వివరించారు. జగన్ అరాచక రాజకీయాలపై యువత ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జగన్ బాధితుడు కాదని.. నిందితుడంటూ వ్యాఖ్యానించారు. జగన్ బెంగళూరు నుంచి వచ్చినప్పుడల్లా కొత్త వాదన తెస్తారన్నారు. వివేకా హత్య కేసులో ఏం జరిగిందో నిక్కరు వేసుకున్న కుర్రాడు కూడా చెబుతాడని.. అలాంటి వాటిల్లో కూడా జగన్ అసత్యాలు చెబుతున్నారని అంటూ దుయ్యబట్టారు. వైఎస్ కుటుంబంతోనే రాజకీయాలు నేరమయ్యాయని.. రాజకీయాల్లోకి ఫ్యాక్షన్ తెచ్చారని మంత్రి మండిపడ్డారు. 1989లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీమలో ఫ్యాక్షనిజానికి అండగా నిలిచిందని ఆరోపించారు. నాటి ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలో పార్నపల్లి అనే గ్రామంలో టీడీపీకి భారీ మెజార్టీ వచ్చిందని.. ఆ గ్రామానికి చెందిన టీడీపీ నేతల ఇళ్లకు డ్రిల్ చేసి డైనమేట్లు పెట్టి పేల్చారని.. ఇదీ రాజారెడ్డి చరిత్ర అని చెప్పుకొచ్చారు. ఓ ఇంటిని డైనమేట్లు పెట్టి పేల్చేసిన ఘటనను ఇప్పటికీ ఎవ్వరూ మరిచిపోలేదన్నారు.


## గొడ్డలి పార్టీతో జాగ్రత్త సుమా

చిత్తూరు: ఆహారమే ఔషధం, వంటశాలే ఔషధ శాల. ఈ మాట నేను ఎప్పుడూ చెబుతాను. మనం తినే ఆహారమే మనకు తిరుగులేని ఆరోగ్యాన్ని అందిస్తుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. శనివారం చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి మండలం కండ్రిగలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. తన వరకు తాను పూర్తి ఆహార నియమాలు పాటిస్తానని, మంచి అలవాట్లు, మంచి ఆహారం, వ్యాయామం, మంచి ఆలోచనల ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటివి జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సంపద ఉన్నవాళ్లకంటే ఆరోగ్యంగా ఉన్నవాళ్లే అదృష్టవంతులని ఉద్ఘాటించారు.

ఈ సందర్భంగా 'సంజీవని' కార్యక్రమం ప్రాముఖ్యతను సిఎం వివరించారు. 'రామ రావణ యుద్ధంలో లక్ష్మణుడి ప్రాణాలు కాపాడేందుకు హనుమంతుడు సంజీవనిని తీసుకొచ్చారు. అదే స్ఫూర్తితో, డిజిటల్ హెల్త్ రికార్డులతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ కార్యక్రమానికి 'సంజీవని' అని పేరు పెట్టాం. సంపద కంటే ఆరోగ్యమే గొప్పది. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు అన్నారు' అని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచస్థాయి వైద్య సేవలను ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**గొడ్డలి పార్టీతో జాగ్రత్త సుమా**

చిత్తూరు: 'సమాజానికి గొడ్డలి పార్టీ హానికరం.. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. చిత్తూరు జిల్లా యాదమర్రిలో ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో సీఎం మాట్లాడారు. రప్పారప్పా రంకెలు.. జంతు రక్తంతో కటౌట్లకు అభిషేకాలా..సీబీఎన్ దగ్గర తోక జాడిస్తే.. ప్రజాహితం కోసం తోక కట్ చేస్తానని హెచ్చరించారు. గొడ్డలి పార్టీ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి, ప్రజాస్వామ్యంలో ఆ పార్టీకి చోటులేదని సీఎం అన్నారు. అభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ ఇవ్వాలి. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రోజుకొక నాటకమాడుతున్నారు. అసత్య ప్రచారాలతో రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు. కోడి కత్తి, గులకరాయి నాటకాలు గుర్తున్నాయి కదా? దళిత యువకుడు సుబ్రమణ్యాన్ని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వారికి సన్మానాలా? కుటుంబ బంధాలపై గొడ్డలి వేటు.. తల్లి, చెల్లికి ఆస్తులివ్వకుండా వేధించారు. తల్లి, చెల్లికి న్యాయం చేయలేని వారు.. ప్రజలను ఏం చూస్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారు. నేను ప్రజల సేవకుణ్ణి.. పెత్తందారు కాదు. నిరంతరం పనిచేసి పేదల రుణం తీర్చుకుంటా. ప్రజల ఆస్తులు, ప్రాణాలకు రక్షణ కల్పించింది. ఎన్డీయే కూటమి అని సీఎం అన్నారు. జగన్



నంగనాచిలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్ నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలేనని విమర్శించారు. మాజీ మంత్రి వివేకా హత్యకేసులో తనపై దుష్ప్రచారం చేశారని ఆగ్రహించారు. బాబాయ్ హత్యలో తనపై నారాసుర రక్త చరిత్ర అని ప్రచారం చేశారని దుయ్యబట్టారు. డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంను చంపిన ఎమ్మెల్సీ అనంతబాబుకు.. జగన్ సన్మానం చేశారని సెటైర్లు గుప్పించారు. తల్లి, చెల్లిని చూడనివారు ప్రజలకు మంచి చేస్తారా..? అని ప్రశ్నించారు.

ఏపీ అభివృద్ధిని చూసి గొడ్డలి పార్టీ ఓర్వలేకపోతోందని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. అమరావతిపై గొడ్డలి వేటు వేసిన వ్యక్తి జగన్‌రెడ్డి అని విమర్శించారు. అసత్య ప్రచారాలతో జగన్ అండ్ కో లబ్ది పొందాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. కోడి కత్తి, గులకరాయి నాటకాలు గుర్తున్నాయి కదా? అని ప్రశ్నించారు. కులమతాల మధ్య చిచ్చుపెట్టి రోజుకో నాటకమాడుతున్నారని విమర్శించారు.

## శ్రీ శనీశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు పూజలు



**శ్రీకాళహస్తి, మే 23 ( ఉత్తేజిత దినపత్రిక ):**

శ్రీకాళహస్తీశ్వర ఆలయంలోని శ్రీ శనీశ్వర స్వామికి శనివారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గల శ్రీ శనీశ్వర స్వామికి ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు, తైలాభిషేకం, హారతులు, ధూప దీప నైవేద్యములను నిర్వహించడమైనది.సదరు కార్యక్రమంలో భక్తులు, పుర ప్రజలు పాల్గొన్నారు.

# టెక్నికల్ అసిస్టెంట్ రాంభూపాల్ నాయుడుని విధులు నుండి తొలగించాలని బిజెపి యువమోర్చా డిమాండ్

### టెక్నికల్ అసిస్టెంట్ రాంభూపాల్‌పై ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత



నంద్యాల జిల్లా బీజేపీ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ, మండల పరిధిలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రాంభూపాల్ గారి విధుల నిర్వహణపై ప్రజలు, ఉపాధి హామీ కూలీలు, మేట్‌లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ల నుండి అనేక ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ఎంపీడీవో గారికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.గ్రామాలలో ఉపాధి హామీ పనుల నిర్వహణలో అవకతవకలు జరుగుతున్నాయని, ఒక మేట్ పరిధిలోని పనులను మరో మేట్ పేరుపై నమోదు చేయడం, పనుల వివరాలలో గందరగోళం సృష్టించడం వల్ల గ్రామాల్లో వివాదాలు తలెత్తుతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నామని తెలిపారు. అలాగే మేట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు ఇతర సిబ్బంది మధ్య అనవసర విభేదాలు, గొడవలు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల కారణంగా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులు నిలిచిపోయే ప్రమాదం ఉందని, దాంతో పేద కూలీలు ఉపాధి అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని వివరించారు. అదేవిధంగా విధుల నిర్వహణలో అవినీతి, అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై కూడా సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని కోరినట్లు తెలిపారు.ఈ మధ్యకాలంలోనే ఆవలదొడ్డి గ్రామంలో కూడా ఇలా జరగడం వలన రెండు కులాల మధ్యన భారీ గొడవ జరగడం జరిగింది ఈ గొడవకు ముఖ్య కారణం టెక్నికల్ అసిస్టెంట్ రాంభూపాల్ నాయుడు కారణం అని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.


ఈ సందర్భంగా ఎంపీడీవో గారికి సమర్పించిన వినతిపత్రంలో క్రింది అంశాలను ప్రస్తావించినట్లు చెప్పారు:టెక్నికల్ అసిస్టెంట్ రాంభూపాల్ గారి విధుల నిర్వహణపై సమగ్ర విచారణ చేపట్టాలి.అవినీతి, అక్రమాల ఆరోపణలను నిష్పక్షపాతంగా పరిశీలించాలి.విచారణ పూర్తయ్యే వరకు అవసరమైతే విధుల నుండి తప్పించి విచారణ నిర్వహించాలి.ఆరోపణలు నిజమని తేలితే కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.

ఉపాధి హామీ పనులు అంతరాయం లేకుండా కొనసాగేందుకు

తక్షణ చర్యలు చేపట్టాలి.ప్రజల ప్రయోజనాలు, ఉపాధి కూలీల హక్కులు మరియు ప్రభుత్వ నిధుల పరిరక్షణ దృష్ట్యా అధికారులు వెంటనే స్పందించి పారదర్శక విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని విజయ్ భాస్కర్ డిమాండ్ చేశారు.

# శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సదన్ వసతి గృహంలో పారిశుధ్యం అధ్వానం

**శ్రీకాళహస్తి, మే 23 ఉత్తేజిత :**



పంచభూత లింగ క్షేత్రాల్లో ఒకటైన శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు.అయితే ఆలయానికి పక్కనే ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సదన్ వసతి గృహంలో పారిశుధ్యం అధ్వానంగా మారింది. ఈ సదన్ వరండాలో చెత్త బుట్ట బోర్లాపడి ప్లాస్టిక్ బాటిళ్లు, పేపర్ కప్పులు, ఆహార పదార్థాల వ్యర్థాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. చీపురు, బకెట్లు పక్కనే ఉన్నా చెత్తను తొలగించే నాథుడే లేడు. ఈ దృశ్యాలను ఒక భక్తుడు ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పెట్టడం వలన వైరల్ అయింది.గుడికి వచ్చే భక్తులకు వసతి కల్పించే సదన్‌లోనే ఇలా చెత్త ఉంటే ఆలయ ప్రతిష్ఠకు భంగం కలిగినట్లే అని భక్తులు వాపోతున్నారు.చెత్త కుప్పల వల్ల దుర్వాసన, దోమలు, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాహు-కేతు పూజలకు ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రంలో సదన్‌ను దేవస్థానం నిర్వహిస్తున్నా సిబ్బంది పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.ఈ విషయంపై సదన్ మేనేజ్‌మెంట్ లేదా దేవస్థానం ఈవో నుంచి ఇంకా అధికారిక స్పందన రాలేదు.గతంలో కూడా పారిశుధ్యంపై ఫిర్యాదులు వచ్చినా శాశ్వత పరిష్కారం చూపలేదని భక్తులు చెబుతున్నారు.వెంటనే సదన్‌లో పారిశుధ్య పనులు చేపట్టాలి.ప్రతి అంతస్తులో చెత్త బుట్టలు, రోజూ రెండు సార్లు క్లీనింగ్ సిబ్బందిని ఏర్పాటు చేయాలి పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించాలి

పుణ్యక్షేత్రం పరువు నిలపాలంటే అధికారులు తక్షణం స్పందించాలని భక్తులు కోరుతున్నారు.

# తుంగభద్ర నది నుండి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి

**ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

కర్నూలు, మే 23:- తుంగభద్ర నది నుండి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం ఆంధ్రప్రదేశ్--తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా అరికట్టే అంశంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. తుంగభద్ర నదిలో ఆంధ్రప్రదేశ్--తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. నదిలో స్పష్టమైన హద్దులు లేకపోవడం వల్ల తెలంగాణ వైపు నుంచి కొంతమంది ట్రాక్టర్ యజమానులు ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వచ్చి అక్రమంగా ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్నారని కొంతలపాడు, దుద్యాల, ఎదురూరు, సుంకేసుల గ్రామాల పరిధిలోని ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని గద్వాల జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని సంయుక్త సర్వే నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. తుంగభద్ర నదిలో ఇరు రాష్ట్రాల పరిధులను స్పష్టంగా గుర్తించే విధంగా హద్దులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొంతలపాడు, దూద్యాల, ఎదురూరు, సుంకేసుల గ్రామాల పరిధిలోని నదీ ప్రాంతాల్లో పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా లేదా తవ్వకాలలో పాల్గొనే వాహనాలు పట్టుబడితే కోర్టు ఆదేశాలు లేకుండా విడుదల చేయవద్దని కలెక్టర్ పోలీసు, రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. అక్రమ ఇసుక తవ్వకాలపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని, నదిలో అనుమానాస్పద కదలికలపై నిరంతర నిఘా కొనసాగించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ మనోహర్, డిపిఓ భాస్కర్, గనుల శాఖ అధికారి శివ పార్వతి, కర్నూలు రూరల్ తహసీల్దార్ రమేష్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నందికొట్కూరులో ఆర్డీ ఆకస్మిక తనిఖీ

**: వర్షాకాలంలో ఎక్కడ డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చూడాలి రీజినల్ డైరెక్టర్ నాగరాజు**

**నందికొట్కూరు మా న్యూస్ మే 23**

నందికొట్కూరు మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణపై రీజినల్ డైరెక్టర్ నాగరాజు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డితో కలిసి పట్టణంలోని కంపోస్ట్ యార్డును పరిశీలించారు.అనంతరం అల్లూరు రోడ్డులో కొనసాగుతున్న డ్రైనేజీ క్లీనింగ్ పనులను స్వయంగా పరిశీలించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో ఎక్కడా డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి, డి ఈ నాసిర్, ఏఈ దినేష్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరస్తులు మారుకుంటే జిల్లా బహిష్కరణ తప్పదు...

### తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్....





తిరుపతి ఉత్తేజిత మే 23. తిరుపతి ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో నేరాలకు నేరస్థులకు చోటు లేదని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై ఉక్కు పాదం మోపుతామని జిల్లా ఎస్పీఎల్. సుబ్బరాయుడు. ఐపిఎస్. తీవ్రస్థాయిలో హెచ్చరించారు. శనివారం తిరుపతి పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న సుమారు 450 మంది రౌడీ షీటర్లు గంజాయి నిందితులు ఫోక్సో కేసుల ముద్దాయిలకు నిర్వహించిన ప్రత్యేక మెగా కౌన్సిలింగ్ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పవిత్రమైన తిరుపతి ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రవర్తించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబడును స్పష్టం చేశారు. ఇప్పటికే జిల్లాలో 13 మంది రౌడీ షీటర్ల పై పీడీ యాక్ట్ గంజాయి విక్రయిస్తున్న 17 మందిపై పిఐటి - ఎన్ డి పి ఎస్ చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. నేరస్తులలో మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అని ఒకవేళ పద్ధతి మార్చుకోకుండా పదేపదే నేరాలకు పాల్పడితే జిల్లా బహిష్కరణ చేయడానికి వెనుకాడపుమని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా గంజాయి వినియోగాన్ని అరికట్టేందుకు పోలీస్ శాఖ అత్యాధునిక సాంకేతికను ఉపయోగిస్తుందని ఐదు నిమిషాలలో ఫలితాన్ని ఇచ్చే యూరిన్ టెస్ట్ కిట్ల ద్వారా గంజాయి సేవించే వారిని గుర్తించి వారి వెనుక ఉన్న సరఫరాదారుల మూలాలను అణిచివేస్తామని తెలిపారు. మహిళలు మరియు చిన్నారుల భద్రత విషయంలో తమ శాఖ రాజీ లేని పోరాటం చేస్తుందని ప్రజలు భయాందోళనకు గురికాకుండా ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించడమే తమ లక్ష్యం అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు రవి మనోహర చారి, శ్రీనివాసరావు, శ్రీనివాస్ మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### రిజర్వేషన్లతో కొందరికే లబ్ది !

స్వాతంత్ర్యం లభించి 80ఏళ్లకు చేరువలో ఉన్నాం. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ప్రజలు త్యాగాలు చేస్తుంటే కొందరు ఫలితాలు అనుభవిస్తున్నారు. ముఖ్యంగా భారతదేశంలో రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు అనుభవిస్తున్న లగ్జరీ జీవితం అంతా ఇంతా కాదు. ఒక్కసారి ఎమ్మెల్యే, ఎంపి అయితే చాలు..జీవితాంతం సుఖంగా బతికేయవచ్చన పరిస్థితి ఏర్పడింది. పేరుకే ప్రజాస్వామ్యం కానీ.. అదృష్టమంతా ప్రజాప్రతినిధులదే. అధికారాన్ని గుప్పిట్లో పెట్టుకుని ప్రజలను ఓట్లేసే పురుగుల్లా చూస్తున్నారు. కొన్ని తాయిలాలు ప్రకటించి, మొత్తం అధికారం, ఆర్థిక స్వేచ్ఛ వారు అనుభవిస్తున్నారు. అందుకే ప్రజల్లో నివురుగప్పిన నిప్పులా ఉన్న ఆగ్రహం అప్పుడప్పుడు కట్టలు తెంచుకుంటోంది. ఒక్కోసారి చిన్న సమస్యగా ఉన్న వ్యవహారం పెద్ద ఎత్తున ఉవ్వెత్తున ఎగిసి పడుతోంది. ఇటీవల కాక్రోచ్ జనతా పార్టీ ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవాలి. ప్రజల్లో ఏమూలలో దాగివున్న ఆగ్రహం ఇలా బయటకు వస్తోంది. వివిధ రూపాల్లో ఉన్న వ్యతిరేకత ఒక్కటైతే రాజకీయ పార్టీల నేతలు తట్టుకోవడం కష్టం. అనేక దేశాల్లో ఇలాగే ప్రజాగ్రహం కట్టలు తెంచుకున్న సంగతి చూశాం. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక, వెనిజులా తదితర దేశాల్లో ప్రజల ఆగ్రం ఎలా పరిణమించిందో చూశాం. అందువల్ల పాలకులు ప్రజాసంక్షేమం కోరి నిర్ణయాలు తీసుకోవాలి. వాటిని ఆచరణలో పెట్టాలి. నిరంతరం సమస్యలతో పోరాడుతున్న ప్రజలను పట్టించుకోవాలి. తమ సుఖం కాదు..ప్రజల సంక్షేమం ముఖ్యమని గమనించాలి. ధాన్యం కొనుగోలల్లు కావచ్చు, ఫీజుల మోత కావచ్చు...నిరుద్యోగం కావచ్చు...ఇలా అనేక సమస్యలపై ప్రజల్లో ఆందోళనలు గూడుకట్టుకుని ఉన్నాయి. అంఉదకే తరతరాలుగా అధికారంలో తామే ఉండాలన్న కుటిల రాజకీయాలు మానాలి. ఇకపోతే తాజాగా సుప్రీం ధర్మాసనం రిజర్వేషన్ల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. దీనిపై చర్చ జరగాలి. చట్టసభల్లో ఇలాంటి వాటిపై చర్చించాలి. కొందరే రిజర్వేషన్ల ఫలాలు అనుభవించడంపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. కొందరే వీటిని పదేపదే అనుభవించడం ద్వారా మిగతావారికి అడ్డుపడుతున్నారని అభిప్రాయపడింది. గతంలో సిజెఐగా పనిచేసిన బిఆర్ గవాయ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. క్రిమీలేయర్ ఉండాలని ఆయన ఆనాడు అభిప్రాయ పడ్డారు. కొందరు రిజర్వేషన్లు అనుభవించాక, తమ కుటుంబంలోని వారంతా అదే రిజర్వేషన్ల మెట్లెక్కాలని చూస్తున్నారు. తాజాగా ఇప్పుడు సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఎందుకంటే ఇలా ర ఇజర్వేషన్లు పొందిన వారు రాజకీయంగా వారే స్థిరపడిపోతున్నారు.

# స్వచ్ఛ కర్నూలు నగర నిర్మాణంలో ప్రజల సహకారం అవసరం

**'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని ప్రారంభోత్సవంలో కలెక్టర్ డా.ఏ.సిరి**

**నాలుగు వారాల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యాచరణ అమలు**


**తడి--పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని ప్రజలకు పిలుపు**

కర్నూలు నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడంలో ప్రజల సహకారం అవసరం అని జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని శనివారం నగరంలోని వినాయక ఘాట్ వద్ద నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. మున్సిపల్ కార్మికులు, విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి కే.సీ. కెనాల్‌లో అలాగే ఒడ్డున స్వచ్ఛత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వచ్ఛతను ప్రజల సహకారంతోనే మెరుగుపర్చవచ్చని, ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలను కూడా బాధ్యతగా పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వడం ద్వారా వ్యర్థాల నిర్వహణ సులభమవుతుందని తెలిపారు. నగరంలోని 52 వార్డుల్లో సోర్స్ సెగ్రిగేషన్‌ను మరింత బలోపేతం చేస్తున్నామని, ప్లాస్టిక్, ఈ-వేస్ట్, సి ఢ డి వ్యర్థాలు వంటి చెత్తను ప్రత్యేకంగా సేకరించే విధంగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. త్వరలో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. కే.సీ. కెనాల్ పరిసరాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు, పూడికతీత పనులు చేపడుతున్నామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానాలు విధించడమే కాకుండా అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగర ప్రజలు స్వచ్ఛతను బాధ్యతగా తీసుకొని కార్యక్రమానికి సహకరించాలని కోరారు. కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నాలుగు వారాల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. మొదటి వారంలో రోడ్లు, జంక్షన్లు, రెడ్ మరియు యెల్లో స్పాట్ల శుభ్రత పనులు చేపడతామని, రెండో వారంలో కాలువలు, డ్రైన్లు, వీధుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. మూడో వారంలో వ్యర్థాల వర్గీకరణపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, మార్కెట్లు, వాణిజ్య ప్రాంతాల్లో ప్రత్యేక శుభ్రత చర్యలు నిర్వహిస్తామని తెలిపారు. నాలుగో వారంలో ప్రజా మరుగుదొడ్లు, చెత్త నిర్వహణ వ్యవస్థల మెరుగుదలతో పాటు ఇంటింటికీ చెత్త సేకరణను మరింత బలోపేతం చేస్తామని వివరించారు. కార్యక్రమంలో డిఎన్‌డివో భూపతిరాజు, అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎస్ఈ రమణమూర్తి, ఆర్వోలు స్వర్ణలత, వాజిద్, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ వై.వి. వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ పట్టా పొందడం చాలా సంతోషంగా ఉంది! బోయ లోకేష్ నాయుడు

**ఉత్తేజిత న్యూస్ మే 23 సి. బెళగల్**






మండల పరిధిలోని బురాన్ దొడ్డి గ్రామంలో బోయ సరస్వతి, బోయ రామచంద్రుడుల కుమారుడు, బోయ లోకేష్ నాయుడు గ్రామంలోనే మొదటి ఎంబిబిఎస్ పూర్తిచేసిన వ్యక్తిగా ఘనత దక్కించుకున్నారు.2021 -2026 విద్యా సంవత్సరంలో, తిరుపతి నగరంలోని ఎస్వీ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసి డాక్టర్ పట్టా పొందడం చాలా సంతోషంగా ఉందని, ఇందులో నా తల్లిదండ్రుల కృషి ఎంతో ఉందని, నా తల్లిదండ్రుల కష్టంతోనే ఈ విజయాన్ని సాధించానని, లోకేష్ తన ఆనందాన్ని వ్యక్త పరిచారు. అదేవిధంగా లోకేష్ తల్లిదండ్రులకు తమ కుమారుడు డాక్టర్ పట్టా పొందడం పట్ల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. గ్రామంలో మొదటి ఎంబిబిఎస్ పట్టా పొందడం వలన గ్రామస్తులు బంధువులు, స్నేహితులు లోకేష్ నాయుడుకు అభినందనలు తెలుపుతున్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# బక్రీద్ సందర్భంగా జంతు బలులు నివారించాలి

**ఎమ్మిగనూరు, మే 23:**



బక్రీద్ పర్వదినం సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో జంతు బలులు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి మురళీకృష్ణ,సహా కార్యదర్శి బి.శ్రీనివాసులుద ,జిల్లా సహా కార్యదర్శి శ్రీ రంగా, జిల్లా గోరక్షక్ ప్రముఖ్ శ్రీరాములు, బిజెపి అసెంబ్లీ మాజీ కో కన్వీనర్ తొగట నరసింహులు, పట్టణ బిజేపి అధ్యక్షులు కోరిశెట్టి జట్టప్ప అధికారులకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా డిఎస్పీ, పట్టణ సి.ఐ, రూరల్ సి.ఐ, తహసీల్దార్‌లను కలిసి పండుగ సమయంలో శాంతిభద్రతలు కాపాడాలని, చట్ట విరుద్ధంగా జంతువులను బహిరంగంగా వధించకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు కోరారు. జంతు బలుల వల్ల ప్రజల్లో అసౌకర్యం, పారిశుధ్య సమస్యలు తలెత్తే అవకాశముందని, చిన్నారులపై మానసిక ప్రభావం పడే ప్రమాదం ఉందని బీజేపీ,వి.హెచ్.పి నాయకులు పేర్కొన్నారు. మత సామరస్యాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బి.జే పీ నాయకులు ఉప్పర వెంకటేశ్వర్లు ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు జగ్గాపురం చిన్న ఈరన్న బిజెపి సీనియర్ నాయకులు, గణప వీరేష్ పట్టణ సీనియర్ నాయకులు, అయ్యపు రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,ఈరన్న గౌడ్ పట్టణ ఉపాధ్యక్షులు, నాగేశ్వరరావు పట్టణ కార్యదర్శి, రా.ఎ. వెంకట శర్మ సీనియర్ నాయకులు, కురువ రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు

# మహిళల భద్రత, శక్తి యాప్ గురించి అవగాహన

**: రూరల్ సీఐటీ సుబ్రహ్మణ్యం, ఎస్సై సురేష్ బాబు ఆధ్వర్యంలో**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు మే 22:**



నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ ఉత్తర్వుల మేరకు, నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం సూచనలతో, నందికొట్కూరు టౌన్ యూ పి స్ ఎస్సై సురేష్ బాబు నందికొట్కూరులోని టీటీడీ కళ్యాణ మండపంలో మహిళల భద్రత మరియు అవగాహనపై ప్రత్యేక అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెప్మా సి ఎం ఎం ప్రమీలమ్మ, ఐ సి డి స్ సూపర్వైజర్ ఆశీర్వాదమ్మతో పాటు నందికొట్కూరు మండలానికి చెందిన పొదుపు మహిళలు, పొదుపు సంఘాల లీడర్లు, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన "శక్తి యాప్" గురించి వివరించారు. శక్తి యాప్ హెల్ప్‌లైన్ నంబర్ 7993485111 ను తెలియజేస్తూ, సమాజంలో మహిళల రక్షణ కోసం అమల్లో ఉన్న చట్టాలు మరియు వాటి ద్వారా మహిళలకు కలిగే రక్షణ గురించి అవగాహన కల్పించారు.అలాగే ఎవరైనా అసభ్యంగా లేదాదురుసుగాప్రవర్తించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో 112 మరియు 100 నెంబర్లకు కాల్ చేస్తే పోలీసులు తక్షణమే స్పందిస్తారని తెలిపారు. బాల్య వివాహాలు లేదా చిన్నారులపై నేరాలు జరిగిన సందర్భంలో 1098 కు ఫిర్యాదు చేయాలని, మహిళల సంక్షేమానికి సంబంధించిన 181 వుమెన్ వెల్ఫేర్ సేవల గురించి కూడా వివరించారు.ఇంకా ప్రతి ఒక్కరూ తమ పరిసర ప్రాంతాల్లో శక్తి యాప్ గురించి అవగాహన కల్పించాలని,

వన్ స్టాప్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను మరియు శక్తి టీం పనితీరును కూడా వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొదుపు మహిళలు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, హెల్పర్లు తమ క్లస్టర్లలోని ప్రతి ఒక్కరికీ ఈ విషయాలను తెలియజేయాలని సీఐ సూచించారు. అదేవిధంగా అందరూ తమ మొబైల్ ఫోన్లలో శక్తి యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని కోరుతూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు..

# తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న తుడా చైర్మన్ డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి మరియు టీడీపీ నేత దేవినేని ఉమా మహేశ్వరరావు దంపతులు....

**తిరుపతి స్టాఫ్ రిపోటర్ ఉత్తేజిత మే 23.**



తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి దంపతులు, టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు తమ సతీమణితో కలిసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అర్చకులు మరియు అధికారులు సాంప్రదాయబద్ధంగా ఘనస్వాగతం పలికారు.అనంతరం వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ సిబ్బంది మరియు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాల పుట్టినింటిలో నూతన కార్యవర్గం ఎన్నిక

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ మే 23**




నంద్యాల జిల్లా పుణ్యక్షేత్రాలకు పుట్టినిల్లు అయిన ఆంధ్రప్రదేశ్లోని నంద్యాల జిల్లా మిడుతూరు మండలం రోళ్లపాడు గ్రామంలోని బరక సంజీవరాయ ఆలయంలో ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వివిధ రాష్ట్రాల నుంచి 83 మంది ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు. నూతన అధ్యక్షుడిగా డా. ప్రదీప్ జ్యోతి (కేరళ)
జనరల్ సెక్రటరీగా యశ్వంత్ తివారీ (చండీఘర్)
ట్రెజరర్గా కొండపల్లి కేశవరావు (తెలంగాణ) మహిళా వింగ్ అధ్యక్షురాలిగాబెంగళూరుకు చెందిన మాలిని అలాగే యువజన విభాగం అధ్యక్షుడిగాలి నవీన్ (ఆంధ్రప్రదేశ్) ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డా. ప్రదీప్ జ్యోతి మాట్లాడుతూలి -- "పుణ్యక్షేత్రాలకు పుట్టినిల్లు అయిన ఉమ్మడి కర్నూలు జిల్లాలో సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. 1984లో విశాఖపట్నంలో ఫెడరేషన్ ఏర్పాటు చేసినప్పటి నుంచి బ్రాహ్మణ సంఘ అభివృద్ధికి కృషి చేస్తున్నాం. ఆర్థికంగా వెనుకబడిన బ్రాహ్మణులను అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి. ప్రభుత్వ ఆధీనంలోని దేవాలయాలు హిందువుల నిర్వహణలోకి రావడానికి కృషి చేయాలి. దేశంలో కులప్రాతిపదికన ఉన్న రిజర్వేషన్లను తొలగించి, ఆర్థికంగా వెనుకబడిన వారిని గుర్తించి ఆదుకోవాలి" అని కోరారు. ఈ ప్రాంతానికే చెందిన రాష్ట్ర బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చెరుకుచెర్ల రఘురామయ్య కోరిక మేరకే ఇక్కడ ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు ఆయన చేరుకోవాలని కోరారు. అనంతరం జనరల్ సెక్రటరీ యశ్వంత్ తివారీలి మాట్లాడుతూ ఎన్నికను నిష్పక్షపాతంగా నిర్వహించిన పంజాబ్‌కు చెందిన పండిట్ శేఖర్ శుక్లకు ధన్యవాదాలు. మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయం" అని తెలిపారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ కు ఘనంగా సన్మానించిన తుగ్గలి నవీన్ రెడ్డి

**పత్తికొండ/తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండకు విచ్చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి నవీన్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువాను కప్పి ఘనంగా సన్మానించారు. శనివారం రోజున పత్తికొండ మండలంలోని చక్రాల గ్రామానికి చెందిన ఆర్.ఎస్.ఎస్ సంఘ మిత్రుడు సుధాకర్ కలవడానికి వచ్చిన ఆయనను బిజెపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం పత్తికొండ నియోజకవర్గం బిజెపి నాయకుల,కార్యకర్తల ఆధ్వర్యంలో ఆయన చక్రాల గ్రామంలో తమ ఆర్ఎస్ఎస్ సంఘ మిత్రుడు సుధాకర్ ను కలిశారు.కేంద్ర మంత్రిగా ఉంటూ తమ సంఘ మిత్రుడిని గుర్తుంచుకొని కలవడానికి రావడం చాలా గొప్ప విషయమని బిజెపి నాయకులు తుగ్గలి నవీన్ రెడ్డి తెలియజేశారు.అనంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేయాలని బిజెపి శ్రేణులకు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండలాల అధ్యక్షులు నరేష్,లక్ష్మన్న,శంకర్ బాబు,బిజెపి నాయకులు దండి మల్లికార్జున,రామ్మోహన్, సీసీ రంగన్న,మార్కెట్ డైరెక్టర్ గోవర్ధన్,భాస్కర్ రెడ్డి,బ్రహ్మయ్య,చక్రాల గ్రామ ప్రజలు తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణుల హక్కుల కోసం చైర్మన్ పార్వతమ్మ పోరాటం....



కర్నూలు :- రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కమ్మరి పార్వతమ్మ రాష్ట్ర విశ్వబ్రాహ్మణుల అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నారు.రాష్ట్రంలో ( కమ్మరి, కంచరి, వడ్రంగి, శిల్పి, స్వర్ణకారులు,) పంచ వృత్తులుగా పిలవబడి రాష్ట్రంలో బీసీ- బి (21) విశ్వబ్రాహ్మణుల కులముగా గుర్తించబడి ఉన్నదన్నారు. నేను నా పదవి విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా స్వీకరించిన నాటి నుంచి రాష్ట్ర పర్యటనలో వివిధ జిల్లాలు నియోజకవర్గాలలో పర్యటించాను విశ్వబ్రాహ్మణుల ఆర్థిక స్థితిగతులపై అనేక వృత్తి సంఘాల నాయకులు, ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా గత ప్రభుత్వంలో వెనుకబాటు గురైన విధానాల పై నాకు నివేదికలు,వినతి పత్రాల, ద్వారా సమస్యలు గురించి తెలియజేశారు, గత ప్రభుత్వ మంత్రులకు, ఎమ్మెల్యేలకు ముఖ్య నాయకులకు సమస్యలు గురించి తెలియజేసిన కానీ నేటికీ అవి నెరవేరలేదు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చట్టసభల్లో మా విశ్వబ్రాహ్మణ కులానికి ప్రాతినిధ్యం లేకపోవటమే కారణం వాటన్నిటిని పరిశీలించి క్రోడీకరించి,డెడికేటెడ్ కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా (ఐఏఎస్)రిటైర్డ్ వారికి విశ్వబ్రాహ్మణ కులానికి న్యాయమైన రాజ్యాంగ పరంగా చెంద వలసిన హక్కుల కోసం వినతి పత్రం ద్వారా తెలియజేసారు. రాష్ట్ర జనాభాలో ప్రభుత్వ లెక్కల ప్రకారం ఆరవ అతిపెద్ద బీసీ వృత్తి కులాలుగా ఉన్న స్థానిక సంస్థల్లో విశ్వబ్రాహ్మణులకు రిజర్వేషన్ కల్పించాలని మరియు చట్టసభల్లో 2 ఎమ్మెల్యేలు,1 ఎమ్మెల్సీ, 1 ఎంపీ,సీట్లు కేటాయించి, రాజ్యాంగబద్ధమైన (రిజర్వేషన్)హక్కు కల్పించి, రాజకీయ పదవులలో చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించి ఆర్థికంగా, సామాజికంగా విశ్వబ్రాహ్మణ కులాలు ఎదుగుదలకు అవకాశం కల్పించాలన్నారు. కుల దూషణలు( చారి, పప్పుచారు, కంసాలి వాడు,హంసలోడు, హౌసల) అనే పదాలను నిషేధించాలని ఆలా అన్న వారిని లేదా ఆ పదాలతో దూషించిన వారిని బీసీ క్రిమిలేయర్ చట్ట ప్రకారం శిక్ష అర్హులుగా చట్ట సవరణ చేసి మా విశ్వబ్రాహ్మణుల ఆత్మగౌరవాన్ని కాపాడి, మా హక్కులను కాపాడాలన్నారు. మానవ దైనందిన జీవితంలో ప్రతి విషయంలోనూ మా యొక్క విశ్వబ్రాహ్మణ కులవృత్తులతో మమేకమై ఉన్నటువంటి అన్ని పనులను ఎటువంటి సంకోచం లేకుండా అన్ని వర్గాల వారు ఉపయోగించుకుంటూనే ఉంటారు. కానీ గత ప్రభుత్వంలో మాకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వకుండా ముఖ్యమైన దేవస్థానాల పాలకమండలిలో సమాజంలో ఉన్నటువంటి అనేక సంస్థలలో మాకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వకుండా కాలయాపన చేస్తూ సవతి తల్లి ప్రేమను వలకబోస్తు వచ్చారు. నేటి మా ప్రభుత్వం ఆదరణ త్రీ పథకం ద్వారా మరియు మీావీజు స్కీం ద్వారా ఆర్థిక మరియు వృత్తిపరంగా అభివృద్ధి చేయుటకు కృషి చేయుచున్నది, గత ప్రభుత్వం ఆరవ అతిపెద్ద బీసీ కులంగా ఉన్న మాకు అతి తక్కువ జనాభా ఉన్న కులాలకు ఇస్తున్నటువంటి కనీస ప్రాముఖ్యత ఇవ్వకపోవడం మాపై చూపిస్తున్నటువంటి వివక్ష గా మా విశ్వబ్రాహ్మణుల మనోగతం, గుర్తించి తగు నిర్ణయంతో న్యాయం చేయాలని విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తెలియజేసారు.

# మహిళా భద్రతా కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఎస్పీకి మర్యాదపూర్వక స్వాగతం పలికిన ఎస్సై హరీష

**గాజుల మన్యం రేణిగుంట ఉత్తేజిత :**




మహిళల భద్రత, రక్షణ పట్ల ప్రజల్లో మరింత అవగాహన కల్పించే దిశగా గాజుల మన్యం పరిధిలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి జిల్లా ఎస్పీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ ఎల్. సుబ్బరాయుడు విచ్చేశారు.
ఈ సందర్భంగా గాజుల మన్యం సబ్-ఇన్స్పెక్టర్ ఎస్సై హరీష.. ఎస్పీ సుబ్బరాయుడు గారికి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందించి, సాదరంగా ఆహ్వానం పలికారు.
సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడానికి, మహిళల రక్షణ కోసం పోలీసు శాఖ తీసుకుంటున్న కఠిన చర్యలను గురించి వివరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆపద సమయాల్లో మహిళలు పోలీసుల సహాయం ఎలా పొందాలి, అత్యవసర టోల్-ఫ్రీ నెంబర్లు మరియు రక్షణ యాప్‌ల వినియోగం తదితర అంశాలపై ఈ కార్యక్రమంలో ప్రధానంగా చర్చించారు.
మహిళా భద్రత పట్ల పోలీసుల నిబద్ధతను తెలియజేస్తూ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, మహిళలు మరియు ప్రజలు చురుకుగా పాల్గొన్నారు.

# గిరిజనులు ముద్దుబిడ్డ ఏం సుబ్బయ్య కి ఘన సత్కారం

**శ్రీకాళహస్తి,మే 23 ( ఉత్తేజిత దినపత్రిక )**



: శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం యం.సుబ్బయ్య కీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా వచ్చిన శుభ సందర్భంగా చిత్తూరు అంబేద్కర్ భవన్లో వెయ్యి మంది గిరిజనుల మధ్య ఘన సన్మానం కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగినది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడు కుప్పం షణ్ముగం రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అనేది బడుగు బలహీన వర్గాల ఆశయాలతో ఏర్పడిన పార్టీ అని పేర్కొన్నారు. నందమూరి తారక రామారావు పేదవాడి కడుపు నింపాలి, ఉండడానికి ఇల్లు ఉండాలి, కట్టుకోవడానికి బట్టలు ఉండాలనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. గిరిజనులు, బడుగు బలహీన వర్గాలు పరిపాలించే స్థాయికి ఎదగాలని కలలు కన్న పార్టీ తెలుగుదేశమని అన్నారు.
అల్లూరి సీతారామరాజు వంటి మహావీరుడు గిరిజనుల ఆత్మగౌరవం కోసం పోరాడారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో నేడు గిరిజనులు అన్ని రంగాల్లో ముందుకు వస్తున్నారని తెలిపారు.
అట్టడుగు సామాజిక వర్గానికి చెందిన సుబ్బయ్య గారి సేవలను గుర్తించి రాష్ట్ర కార్యదర్శి పదవిని ఇవ్వడం గర్వకారణమని అన్నారు. యానాది సామాజిక వర్గం అంటే కేవలం పాములు పట్టే వాళ్లు కాదని, పరిపాలించే సామర్థ్యం ఉన్న గొప్ప సమాజమని కొనియాడారు.

# రైతులు ఎలాంటి తొందరపాటు పడకుండా పూర్తిగా పక్వానికి వచ్చిన కాయలను మాత్రమే కోయాలి

**రైతులకు దఫాల వారీగా మామిడికాయల కోతపై అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి స్టాఫ్ రిపోటర్ మే 23**



ఈ రోజు జిల్లా కలెక్టర్ గారు జిల్లా లోని మామిడి పంట పరిస్థితులపై ఉద్యాన శాఖ అధికారులతో వర్చువల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో ప్రస్తుత మామిడి పరిస్థితులు, తోతాపురి మామిడి మార్కెట్ ధరలు అలాగే బెనిషా, ఖాదర్ వంటి టేబుల్ రకాల ధరలపై సమీక్ష నిర్వహించారు.
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులు ఎలాంటి తొందరపాటు పడకుండా పూర్తిగా పక్వానికి వచ్చిన కాయలను మాత్రమే కోయాలని సూచించారు. మే 25వ తేదీ తర్వాత జిల్లాలోని అన్ని గుజ్జు పరిశ్రమలు ప్రారంభమవుతాయని తెలిపారు.అలాగే మామిడి కాయలను దఫాల వారీగా కోయాలని, తద్వారా మార్కెట్‌లో ధరలు స్థిరంగా ఉండే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యాన శాఖ అధికారులు తప్పనిసరిగా ప్రాసెసింగ్ యూనిట్లను నిరంతరం సందర్శిస్తూ రైతులకు సరైన ధరలు లభించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.రైతులకు దఫాల వారీగా మామిడికాయల కోతపై అవగాహన కల్పించాలని ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు. ఒకేసారి కోతలు చేపట్టకుండా, పక్వానికి వచ్చిన కాయలను దశలవారీగా కోయడం ద్వారా మార్కెట్‌లో ధరలు స్థిరంగా ఉండటమే కాకుండా రైతులు మంచి లాభాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

# యడ్యూరప్ప గారికి స్వాగతం పలికిన కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, మే 23 ( ఉత్తేజిత దినపత్రిక ):**



దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి వాయులింగేశ్వరుని పుణ్యక్షేత్రానికి విచ్చేసిన కర్ణాటక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు బి.ఎస్ యడ్యూరప్ప కి,భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యుడు బి.వై.రాఘవేంద్ర కి ఆలయ అతిథి గృహం వద్ద బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ బిజెపి సభ్యులతో కలిసి ఆత్మీయస్వాగతం తెలియజేయటం జరిగనది. తదనంతరం ఆలయం నందు వారు రాహు కేతు ప్రత్యేక పూజలో పాల్గొని, శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకొని స్వామి అమ్మ వార్ల వేద ఆశీర్వచనం అనంతరం ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు,ఆలయ అధికారులు, భారతీయ జనతా పార్టీ నాయకులు వారికి స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక,తీర్థప్రసాదాలు అందజేయడం జరిగనది. ఈ కార్యక్రమం లో దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు చాగణం శైలజ, వెంకట రమణ నాయుడు,
సీనియర్ సభ్యులు కండ్రిగ ఉమా,
గరికపాటి రమేష్ బాబు, మండల
అధ్యక్షులు హరీష్ రెడ్డి, భగీర్తి వెంకటేష్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షు రాలు ఉమా సింగ్, యువ మోర్చా అధ్యక్షులు భరత్ నాయుడు, హరి రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## కేన్స్‌లో మిస్ వెనెజువెలాపై దాడి..!



**ఫ్రాన్స్:** సినీ, ఫ్యాషన్ రంగం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే కేన్స్ చిత్రోత్సవాలు ప్రస్తుతం ఫ్రాన్స్‌లో జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఓ అనూహ్య ఘటన చోటు చేసుకుంది. కేన్స్‌లోని హోటల్ రూమ్‌లో సెలబ్రిటీ స్టైలిస్ట్ లగునా తనపై కత్తెరతో దాడి చేసినట్లు మిస్ వెనెజువెలా 2025 ఆండ్రియా డెల్ వాల్ ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో వీడియో పోస్ట్ చేశారు. అందులో ఆమె ముఖంపై రక్తపు మరకలు కనిపిస్తుండగా.. గది అంతా చిందరవందరగా ఉంది. ఆమె స్టైలిస్ట్ సైతం అక్కడే ఉండడం గమనార్హం. ఈ ఘటన మంగళవారం చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆండ్రియాపై దాడి గురించి హోటల్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు సెలబ్రిటీ స్టైలిస్ట్ లగునాను అరెస్ట్ చేసినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. వారిద్దరి మధ్య వాగ్వాదం జరగడంతో స్టైలిస్ట్ ఆమెపై దాడి చేసిట్లు తెలిపాయి. అయితే ఈ ఘటనపై కేన్స్ నిర్వాహకులు, ఫ్రాన్స్ ప్రభుత్వం నుంచి ఎటువంటి అధికారిక స్పందన వెలువడలేదు.




## నా కుమారుడి పెళ్లికి హాజరైతే చంపేస్తారు : ట్రంప్

**వాషింగ్టన్:** ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలో జరగనున్న తన పెద్ద కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ వివాహానికి తాను హాజరుకాకపోవచ్చని పేర్కొన్నారు. ఆ వేడుకకు హాజరైనా.. హాజరుకాకపోయినా తప్పుడు వార్తలతో తనను చంపేస్తారని చమత్కరించారు. అందుకే వివాహానికి హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని.. అయితే ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు, భద్రతాపరమైన ఆందోళనల నేపథ్యంలో అది కష్టంగా మారే అవకాశం ఉందని తెలిపారు. 48 ఏళ్ల డొనాల్డ్ ట్రంప్ జూనియర్ ఈ వారాంతంలో తన ప్రియురాలు బెట్టినా ఆండర్సన్‌ను వివాహం చేసుకోనున్నారు. ఈ వేడుక బహమాస్‌లో జరగనుంది. భద్రతా కారణాల దృష్ట్యా ఈ వివాహానికి సన్నిహితులను మాత్రమే ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ట్రంప్ జూనియర్ 2005లో వెనెసాను వివాహం చేసుకున్నారు. ఆ తర్వాత వీరి మధ్య విభేదాలు రావడంతో 13 ఏళ్ల తమ వైవాహిక బంధానికి స్వస్తి పలుకుతూ 2018లో విడాకులు తీసుకున్నారు. వీరికి ఐదుగురు సంతానం. 2020లో ట్రంప్ జూనియర్‌కు ఫాక్స్‌న్యూస్ మాజీ హోస్ట్ కింబర్లీతో నిశ్చితార్థం జరగ్గా.. తర్వాత దానిని రద్దు చేసుకున్నారు. అనంతరం మోడల్, సామాజికవేత్త అయిన బెట్టినా ఆండర్సన్‌తో ట్రంప్ జూనియర్ గతేడాది ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు.




## అభినయ దర్శన వ్యవహారంపై విచారణ

### త్వరలోనే అసలు రంగు బయటపడతుంది
### హోం మంత్రి అనిత వెల్లడి

**విశాఖపట్నం, మే 22:** క్రైస్తవ మత ప్రచారకుడు, నటుడు అభినయ్ దర్శన్ వ్యవహారంపై హోం మంత్రి అనిత స్పందించారు. అభినయ్ దర్శన్ వ్యవహారంలో విచారణ జరుగుతోందని.. ఈ వ్యవహారంలో రాజకీయ కోణంపైనా పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. కుట్రకోణం లేకపోతే కడప నుంచి అల్లూరి జిల్లాకు రావాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. అమాయకపు గిరిజనులను అభినయ్ దర్శన్ నమ్మించి పాస్టర్ అవతారం ఎత్తారని.. ఆయనపై దాడి జరగకపోయినా జరిగిందని నమ్మించారన్నారు. అభినయ్ దర్శన్ వ్యవహారంలో ఎవరు ఉన్నారనేది త్వరలో బయటపడుతుందని తెలిపారు. దర్శన్‌పై క్రిమినల్ కేసులు ఉన్నాయని.. వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రయత్నం చేశారని హోంమంత్రి వెల్లడించారు. ప్రభుత్వాన్ని బదనాం చేసే దృక్పథం ఏమైనా ఉందా అనే కోణంలో విచారణ జరుగుతోందని చెప్పారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఇటువంటి నాటకాలు చెల్లవని.. ఇలాంటి ఆలోచనలు ఇంకెవరికైనా ఉంటే మానుకోవాలని హితవుపలికారు. ఎవరైనా ఇటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అభినయ్ దర్శన్‌ను కస్టడీలోకి తీసుకొని విచారణ చేస్తామని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

## రెండో వారం 'నో వెహికల్ డే' పాటించిన మంత్రి నిమ్మల

- పాలకొల్లు నుంచి రైలులో విజయవాడకు రాక
- అక్కడి నుంచి సైకిల్‌పై పార్టీ కార్యాలయానికి చేరిక

**పాలకొల్లు, మే 22:** రెండో వారం 'నో వెహికల్ డే' సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు రైలులో ప్రయాణించారు. శుక్రవారం పాలకొల్లు నుంచి ట్రైన్‌లో సాధారణ ప్రయాణికులతో కలిసి విజయవాడకు మంత్రి చేరుకున్నారు. రామవరప్పాడు రైల్వే స్టేషన్ నుంచి మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం వరకు సైకిల్‌పై వెళ్లారు. వరుసగా రెండో వారం కూడా నో వెహికల్ డే సందర్భంగా సుమారు 18 కిలోమీటర్ల మేర మంత్రి నిమ్మల సైకిల్ తొక్కారు. తాడేపల్లి దగ్గర నిమ్మలకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ స్వాగతం పలికారు. ఒకే సైకిల్‌పై ఇద్దరూ కూడా పార్టీ కార్యాలయానికి వెళ్లారు. జగన్ ఒక పిచ్చి తుగ్లక్ అంటూ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు. పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. జగన్ మావిగన్ అంటే కూటమి భయపడటం లేదని.. ప్రజలే భయపడు తున్నారని తెలిపారు. అధికారం కోసం జగన్ ఎంతకైనా తెగిస్తారని మండిపడ్డారు. హత్యా రాజకీయాలు జగన్‌కు అలవాటన్నారు. అమరావతిలో జరుగుతున్న పనులు చూసి వైసీపీ అధినేతకు భయం మొదలైందని.. అందుకే అమరావతిపై విషం కక్కుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ మళ్లీ సీఎం అయితే పొట్టేలు తలల స్థానంలో ప్రజల తలలు నరుకుతారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు 11 సీట్లు కూడా రావని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

## తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్ పిల్లలకు రిజర్వేషన్లు అవసరమా? : సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ:** రిజర్వేషన్ల అంశంపై శుక్రవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్ అధికారులుగా ఉన్న పిల్లలకు వీటి అవసరమేంటని ప్రశ్నించింది. వెనకబడిన తరగతుల్లోని సామాజికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన వర్గాలకు (క్రీమీ లేయర్) రిజర్వేషన్ ప్రయోజనాలకు సంబంధించి దాఖలైన ఓ పిటిషన్‌పై విచారణ జరిగింది. "తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్ లు. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్నారు. ఇలా ఒక స్థాయికి చేరుకున్న వ్యక్తుల్ని మినహాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయి. కానీ, మీరు మాత్రం ఆ మినహాయింపుల్ని ప్రశ్నిస్తున్నారు. ఇది కూడా దృష్టిలో పెట్టుకోవాల్సిన అంశం. విద్యా, ఆర్థికంగా సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్నవారు మళ్లీ తమ పిల్లలకు రిజర్వేషన్లు కోరుతున్నారు. ఇలాగే కొనసాగితే రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేము. తల్లిదండ్రులు ఉన్నత స్థాయికి చేరిన తర్వాత పిల్లల పరిస్థితి కూడా మారుతుంది. రిజర్వేషన్ల అమలులో సమతుల్యత అవసరం" అని ఆ పిటిషన్ విచారణలో భాగంగా జస్టిస్ నాగరత్న అన్నారు. రిజర్వేషన్ల ద్వారా లబ్ధిపొంది సామాజిక, ఆర్థిక సాధికారిత తర్వాత తమ కుటుంబంలోని తర్వాతి తరానికి అదే రిజర్వేషన్ పొందే విషయంలో ఎవరికి వారు పునః పరిశీలించుకోవాలని కోర్టు అభిప్రాయపడింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది.

## పెన్షన్లపై జగన్ అబద్ధాల ప్రచారం

### వైసిపి హాయంలోనే 11 లక్షలు తొలగింపు
### మండిపడ్డ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**అమరావతి, మే 22:** పెన్షన్‌లపై మాజీ సీఎం వైఎస్ జగన్ అవాస్తవాలు మాట్లాడుతున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. ఈ మేరకు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు హయాంలో 6 లక్షల పెన్షన్లు తొలగించారని జగన్ పచ్చి అబద్ధం చెప్పారన్నారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో ఏకంగా 11 లక్షల మంది నిరుపేదల పెన్షన్లను నిర్దాక్షిణ్యంగా తొలగించిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో మృతిచెందిన వారి పెన్షన్లు మాత్రమే రద్దయ్యాయని వివరించారు. కూటమి ప్రభుత్వంలో 22 నెలల్లో కొత్తగా 2.50 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేస్తే.. 6 లక్షల పెన్షన్లు తొలగించారని జగన్ అబద్ధాలు మాట్లాడుతున్నారని మంత్రి ÷ర్ అయ్యారు. ఐదేళ్ల జగన్ ప్రభుత్వంలో పెన్షన్ల కోసం రు.91 వేల కోట్లు ఖర్చు చేస్తే.. కూటమి ప్రభుత్వంలో 22 నెలల్లోనే రికార్డు స్థాయిలో రూ.63,157 కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. జగన్ రెడ్డి అబద్ధపు ప్రచారాలను రాష్ట్ర ప్రజలు ఎవరూ నమ్మవద్దని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు

## హత్యారాజకీయాలు జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య

- జగన్ చరిత్ర తెలిసిన వారికి ఇవన్నీ అర్థం అవుతాయి
- వైఎస్ మరణం, వివేకా మరణంపై జగన్‌వైపే అనుమానాలు
- జగన్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన మంత్రి అచ్చన్నాయుడు



**అమరావతి, మే 22:** హత్యా రాజకీయాలు, అక్రమాల్లో ఆరితేరిన ఘనుడు జగన్ అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన చరిత్ర చూస్తే ఇదే కనిపిస్తుందని అన్నారు. ఇటీవల వైఎస్ జగన్ ఇమీడియా సమావేశంలో చేసిన కొన్ని సంచలన వ్యాఖ్యలపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తమ కుటుంబంలో జరిగిన మరణాలకు సీఎం చంద్రబాబు నాయుడే కారణమంటూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ప్రవర్తన చూస్తుంటే 'అపరిచితుడు' సినిమా పాత్ర గుర్తుకొస్తోందని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్ తాత వైఎస్ రాజారెడ్డిని ఎందుకు హత్య చేశారో ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ తెలుసని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వైఎస్ కుటుంబం నడిపిన దమనకాండను, అరాచకాలను ఆనాటి బాధితుడు పార్థసారథిరెడ్డి స్వయంగా వివరించారని గుర్తు చేశారు. రాజారెడ్డి హత్య కేసులో నిందితులుగా ఉన్న వారందరినీ కాలక్రమేణా తుదముట్టించారు. అయితే, రాజారెడ్డి హత్యకేసులో ఉన్న వ్యక్తి ఇవాళ వైసీపీలోనే కొనసాగుతుండటం.. జగన్ ద్వంద్వ నీతికి నిదర్శనమని విమర్శించారు. వైఎస్ కుటుంబానికి ఉన్న క్రూరత్వం, అరాచకాల చరిత్ర ప్రస్తుత తరానికి పూర్తిగా తెలియాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అసెంబ్లీలో చంద్రబాబు నాయుడు మాట్లాడిన రెండు రోజులకే వైఎస్ రాజశేఖరరెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారంటూ జగన్ చేస్తున్న ప్రచారం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. ఆనాడు అసెంబ్లీలో చంద్రబాబు మాట్లాడిన మాటల అసలు సందర్భాన్ని వివరిస్తూ.. తిరుమల వేంకటేశ్వర స్వామికి ఎవరైనా కీడు తలపెడితే వారికి ఎప్పటికీ మంచి జరగదు అని మాత్రమే చంద్రబాబు అన్నారని గుర్తు చేశారు. ఆ మాటలను జగన్ ఇవాళ తన స్వార్థం కోసం వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. గతంలో వైఎస్సార్ మరణం వెనుక 'రిలయన్స్' సంస్థ పాత్ర ఉందంటూ నానా హంగామా చేసి.. ఇప్పుడు చంద్రబాబును లాగడంలో అర్థం లేదన్నారు. ఇప్పటికైనా జగన్ ఇలాంటి వక్రీకరణలు మానుకోవాలని హితవు పలికారు. జగన్ బాబాయ్, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి ఎలా చనిపోయారో, ఆ హత్య వెనుక ఎవరున్నారో రాష్ట్ర ప్రజలందరికీ స్పష్టంగా తెలుసని అచ్చెన్నాయుడు అన్నారు. మొదట గుండెపోటు అని నమ్మించే ప్రయత్నం చేసి, ఆపై గొడ్డలితో నరికి చంపిన చరిత్ర వారిదేనని, అందుకే వైసీపీని తాము 'గొడ్డలి పార్టీ' అని పిలుస్తున్నామని స్పష్టం చేశారు. ఐదేళ్లు అధికారంలో ఉండి కూడా వివేకా హంతకులను ఎందుకు పట్టుకోలేకపోయారో జగన్ సమాధానం చెప్పాలని నిలదీశారు. వివేకానంద కూతురు సునీతను అడిగితే నిజాలు చెబుతుందన్నారు. హత్యారాజకీయాల్లో ఆరితేరిన జగన్ వైఎస్ మరణంలోనూ పాత్ర ఉందని ఆనాడు లోకం కోడై కూసిందన్నారు.

## 'వాయుఅస్త్ర' ప్రయోగం విజయవంతం



**న్యూఢిల్లీ:** స్వదేశీ రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసే దిశగా భారత్ అడుగులు వేస్తోంది. తాజాగా ప్రైవేట్ రక్షణసంస్థ అయిన నిబే లిమిటెడ్ తన సొంత ఖర్చుతో వాయుఅస్త్ర లాయిటరింగ్ మ్యూనిషన్ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించింది. గత నెల 18, 19 తేదీల్లో రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో, ఆ తర్వాత 26, 27 తేదీల్లో ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ వద్ద ఈ ప్రయోగాన్ని నిర్వహించినట్లు ఆ కంపెనీ తెలిపింది. లాయిటరింగ్ మ్యూనిషన్ అంటే ఆత్మాహుతి డ్రోన్లు అని అర్థం. మానవరహిత వైమానిక ఆయుధాలైన ఇవి ఆకాశంలో తిరుగుతూ ఉంటాయి. ఏదైనా లక్ష్యాన్ని గుర్తించిన వెంటనే దానిపై విరుచుకుపడతాయి. పోఖ్రాన్‌లో జరిగిన తొలి ప్రయోగంలో 'వాయుఅస్త్ర-1' దాదాపు 10 కిలోల వార్‌హెడ్‌లను మోసుకెళ్లిందని నిబే లిమెటెడ్ పేర్కొంది. తొలి ప్రయత్నంలోనే 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న తన లక్ష్యాన్ని ఇది ఛేదించిందని వెల్లడించింది. లక్ష్యాన్ని టార్గెట్ చేసి మధ్యలోనే విరమించుకోవడం, లేదా తిరిగి మళ్లీ ఎటాక్ చేసే సామర్థ్యం కూడా దీనికి ఉన్నట్లు తెలిపింది. ఇజ్రాయెల్ లాయిటరింగ్ మ్యూనిషన్ టెక్నాలజీ ఆధారంగా దీన్ని తయారు చేసినట్లు పేర్కొంది. రాత్రిపూట నిర్వహించిన ప్రయోగంలో తన ఇన్‌ఫ్రారెడ్ కెమెరాను ఉపయోగించి లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించినట్లు తెలిపింది. ఉత్తరాఖండ్ వద్ద నిర్వహించిన పరీక్షలో 'వాయు అస్త్ర-1' 90 నిమిషాలకు పైగా గాల్లోనే తిరుగుతూ.. 14,000 అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న లక్ష్యాలను విజయవంతంగా ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది.



## ఇరాన్ దెబ్బకు.. అమెరికా బిలియన్ డాలర్ల రీపర్ డ్రోన్లు ధమాల్..!

**ఇరాన్:** ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై జరిపిన యుద్ధంలో అమెరికాకు భారీగానే నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘర్షణల్లో బిలియన్ డాలర్ల విలువైన యూఎస్‌కు చెందిన అత్యాధునిక ఎంక్యూ-9 రీపర్ డ్రోన్‌లను టెహ్రాన్ ధ్వంసం చేసినట్లు సమాచారం. ఈ వివరాలను మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇరాన్ దాడుల్లో యూఎస్ దాదాపు 30 డ్రోన్‌లను కోల్పోయింది. ఇందులో కొన్ని దెబ్బతిన్నవి కాగా.. వాటిని తిరిగి ఉపయోగించుకోలేని పరిస్థితి. ఇవి ఘర్షణకు ముందు పెంటగాన్ వద్ద ఉన్న డ్రోన్ నిల్వల్లో దాదాపు 20 శాతానికి సమానం. ఇందులో చాలా డ్రోన్‌లను ఇరాన్ గాల్లోనే కూల్చివేసింది. మరికొన్ని క్షిపణి దాడుల్లో నేలపై ధ్వంసమయ్యాయి. ఈ ఎంక్యూ-9 రీపర్ డ్రోను ఒక్కొక్కటి సుమారు 30 మిలియన్ డాలర్ల వరకు ఖర్చవుతోంది. వీటిల్లో అత్యాధునిక కెమెరాలు, సెన్సార్లు ఉంటాయి. ఇరాన్‌తో యుద్ధంలో యూఎస్ దళాలు ఈ డ్రోన్‌లను విరివిగా ఉపయోగించాయి. ప్రస్తుతం ఈ రీపర్ డ్రోన్‌ల ఉత్పత్తి ఆగిపోవడం యూఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ.



## సగం అమెరికా ఎయిర్ డిఫెన్స్ క్షిపణులు ఖాళీ

**వాషింగ్టన్:** ఇరాన్‌తో యుద్ధంలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచే క్రమంలో అమెరికా భారీగా తన క్షిపణి నిల్వలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు దాని అమ్ములపొదలోని సగం ఎయిర్‌డిఫెన్స్ క్షిపణులు ఖాళీ అయినట్లు సమాచారం. ఈ మేరకు మీడియాలో కథనాలు వస్తున్నాయి. వాటి ప్రకారం.. ఇరాన్‌పై అమెరికా 200కు పైగా థాడ్ క్షిపణులను ప్రయోగించింది. వీటితో పాటు మధ్యధరా సముద్రంలో మోహరించిన యుద్ధనౌకల నుంచి 100కు పైగా స్టాండర్డ్ మిసైల్-3, స్టాండర్డ్ మిసైల్-6లను వినియోగించింది. దీంతో పెంటగాన్ వద్ద ఉన్న ఇంటర్‌సెప్టర్ నిల్వలు సగానికి పడిపోయాయి. అమెరికా వద్ద ఇంకా సుమారు 200 థాడ్ ఇంటర్‌సెప్టర్‌లు మాత్రమే మిగిలిఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా ఇంత భారీస్థాయిలో క్షిపణులు వినియోగించడంపై రక్షణ రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది అమెరికా- ఇజ్రాయెల్ సైనిక సమన్వయలోపాన్ని ఎత్తిచూపుతోందన్నారు. ఇక, యుద్ధంలో ఇజ్రాయెల్ 100 కంటే తక్కువ యారో ఇంటర్‌సెప్టర్‌లు, 90 డేవిడ్ స్లింగ్‌లను వాడింది. వీటిలో కొన్ని ఇరాన్‌కు మద్దతుగా ఉన్న యెమెన్, లెబనాన్‌ల నుంచి వచ్చే క్షిపణులను అడ్డుకోవడానికి వినియోగించింది. అమెరికా- ఇరాన్ మధ్య ఒప్పందం విషయంపై అనిశ్చితి నెలకొంది. ఈ క్రమంలో అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఆ దేశంపై సైనిక చర్యకు దిగాలనుకుంటే.. అమెరికా క్షిపణి నిల్వలపై ఒత్తిడి మరింత ఎక్కువవుతుందని రక్షణ రంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇదిలాఉండగా.. అమెరికా- ఇజ్రాయెల్ సైనిక సమన్వయాన్ని పెంటగాన్ సమర్థించింది. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో ఇరుదేశాలు రక్షణ భారాన్ని సమానంగా మోశాయని పెంటగాన్ ప్రధాన ప్రతినిధి సీన్ పార్నెట్ తెలిపారు. ఇరుదేశాల యుద్ధ విమానాలు, డ్రోన్ నిరోధక వ్యవస్థలు, అధునాతన వాయు, క్షిపణి రక్షణ సామర్థ్యాలను సమర్థవంతంగా వినియోగించాయన్నారు. ఇజ్రాయెల్ ప్రభుత్వం కూడా దీన్ని సమర్థించింది.

## అమరావతిపై విషం చిమ్ముతున్న జగన్

- మావిగన్ పేరుతో సొంత డబ్బా
- జగన్ వ్యవహార శైలితో ప్రజలు నవ్వుకుంటున్నారు
- విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని వ్యాఖ్య

**విజయవాడ, మే 22:** అమరావతిపై జగన్ విషం చిమ్ముతున్నారని.. ఆయన తన విషపు కళ్లతో అద్భుతమైన రాజధానిని చూస్తారని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని వ్యాఖ్యానించారు. 'మావిగన్' పేరు చెప్తే సీఎం చంద్రబాబు నాయుడికి గుండె నొప్పి వస్తుందని అంటున్నారని.. మావిగన్‌తో జగన్ కామెడీ పీస్‌గా మిగిలిపోతారని ఎంపీ చిన్ని వ్యంగ్యంగా అన్నారు. ఆంధ్రాకు ఏదైనా బ్రాండ్ ఉందంటే అది చంద్రబాబు నాయుడేనని..వచ్చే ఎన్నికల్లో జగన్‌కు ఆ 11 సీట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి శాంతిదూత ప్రవచనాలు చేస్తున్నారని టీడీపీ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మండిపడ్డారు. జగన్ నిన్న గురువారం నిర్వహించిన ప్రెస్ మీట్ చూసి రాష్ట్ర ప్రజలు ఆశ్చర్యపోయారని అన్నారు. జగన్ కుటుంబ చరిత్ర తెలియనివారు లేరని.. ప్రెస్ మీట్‌లో ఆయన మాటలు విని ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. జగన్ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు ఎంపీ చిన్ని కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం బాధాకరమని.. ఆయన మృతిపై జగన్‌కు అనుమానాలు ఉన్నాయన్నారు. అయితే, రాజశేఖర్ రెడ్డి పార్థివదేహం ఇంటికి రాకముందే ముఖ్యమంత్రి పదవి కోసం జగన్ సంతకాల సేకరణ చేశారన్నారు. ఇదే విషయాన్ని చాలామంది సీనియర్ నేతలు తనకు చెప్పారని.. వారంతా ఇప్పుడు వైసీపీలోనే ఉన్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో రౌడీయిజం రాజ్యమేలిందని ఎంపీ చిన్ని ఆరోపించారు. వైఎస్ వివేకానంద రెడ్డి సౌమ్యుడని.. ఆయన్ను దారుణంగా హత్య చేశారన్నారు. వివేకా హత్య కేసుపై ఫ్యాన్ పార్టీ అధినేత మొదట సీబీఐ విచారణ కోరారని, తర్వాత మళ్లీ వెనక్కి తగ్గారని ఎంపీ చెప్పుకొచ్చారు. సీబీఐ విచారణ అంతా జగన్ కుటుంబ సభ్యుల చుట్టే తిరుగుతోందని పేర్కొన్నారు. వైసీపీ గొడ్డలి పార్టీ కాబట్టి అదే గుర్తును పెట్టుకుంటే బాగుంటుందని ఎంపీ చిన్ని ఎద్దేవా చేశారు. వంగవీటి రంగా మానవతావాది అని తాను ఘంటాపథంగా చెబుతానని.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని ఎంపీ చెప్పుకొచ్చారు. రంగా హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వ్యక్తికే వైసీపీ జిల్లా అధ్యక్షుడి పదవిని జగన్ ఇచ్చారని ఆయన మండిపడ్డారు. ఈరోజు విజయవాడ ప్రశాంతంగా ఉందంటే దానికి కారణం సీఎం చంద్రబాబు నాయుడేనని చిన్ని కొనియాడారు. మంత్రి నారా లోకేశ్‌ను చూసి జగన్ ఎన్నో విషయాలు నేర్చుకోవాలని ఎంపీ చిన్ని హితవుపలికారు.

# వ్యవసాయం ఈజీ.. ధాన్యం అమ్మడం కష్టం



**తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం కొనుగోళ్లు,తరలింపు ప్రహసనంగా మారింది. కల్లాల్లో రైతుల దీనస్థితి టీవీల్లో కనిపిస్తున్నా, పత్రికల్లో వార్తలుగా వస్తున్నా..ప్రభుత్వాల్లో చలనం కానరావడం లేదు. పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్న పాలకులకు సామన్య రైతుల వేదన కనిపించడం లేదు. ఎవరు పాలనలో ఉన్నా ఇదే దుస్థితి ఉంది. తమ హయాంలో గొప్పగా చేశామని చెప్పకుంటున్న బిఆర్ఎస్ హాయంలోనూ ఇవే దృశ్యాలు కనిపించాయి. రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయడం ప్రభుత్వాల బాధ్యత. లేదా ఏ పంటను కొంటారో చెప్పి అవే పంటలను పండించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కెసిఆర్ హయాంలో వరేస్తే ఉరే అంటూ చెప్పిన మాటలను అప్పడే మర్చిపోతే ఎలా. దీనికి కెటిఆర్ సమాధానం చెప్పాలి. కానీ ప్రభుత్వంపై నిందలు మోపడం తప్ప గ్రామాలకు వెళ్లి, ప్రభుత్వాన్ని ఒప్పించి కొనుగోళ్లు చేయించే పాత్రను ప్రతిపక్షం తీసుకోవడం లేదు.**

ఇకపోతే ఇప్పుడేమో మంత్రులు చెప్పేదొకటి గ్రామాల్లో కనిపిస్తున్నదొకటి. వర్షాకాలం దగ్గర పడడంతో పాటు, అకాల వర్షాలతోనూ రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. పలుచోట్ల కల్లాల్లో ధన్యం తడిసి కొట్టుకుపోయింది. రోజులతరబడి కొనుగోలు కేంద్రాల్లో రాత్రనక పగలనకా గోస పడుతున్నా.. అధికారులు కనికరిస్తలేరని అన్నదాతలు ఆవేదన చెందుతున్న తీరును ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఈ దేశంలో రైతులంటే అందిరికీ చులకనగా మారింది. ధాన్యం సేకరణపై ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. అయినా పరిస్థితిలో మార్పు రాలేదు. ధాన్యం కాంటా వేయడం లేదు. వేసిన ధాన్యం లారీలకు ఎక్కడం లేదు. లారీలకు ఎక్కేవరకు రైతులే కాపలాగా ఉండాల్సి వస్తోంది. ఆరుగాలం కష్టించి పండించిన పంటను అష్టకష్టాలు పడి కొనుగోలు కేంద్రాలకు తెస్తే రోజుల తరబడి వేచి చూసేలా చేయడం పాలకుల వైఫల్యం తప్ప మరోటి కాదు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పక్కా ప్రణాళిక లేకపోవడమే ఈ దుస్తితికి కారణం. ఇకపోతే తెచ్చిన ధాన్యం అకాల వర్షాలకు ఎక్కడ తడుస్తుందోనని ఆందోళన చెందుతున్నరు. మరోవైపు తాలు, తడిసిందన్న కారణాలతో రకరకాల కొర్రీలు పెడుతూ నిలుపు దోపిడీ చేస్తున్న తీరు ఏ గ్రామం వెళ్ళినా కనిపిస్తుంది. కొనుగోలు కేంద్రంలో యంత్రాల కోసం గొడవలు, సీరియల్ నంబర్, వంతుల పేరిట నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక పండిన ధాన్యం రోడ్డుపైన ఆరబెట్టేందుకు ఉదయం రోడ్డుపై నేర్పుకోవాలి, సాయంత్రం టార్పాలిన్ కప్పి కాపలాకాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాలకు తడుస్తున్న వడ్లు మొలకెత్తుతుంది. కొనేటప్పుడు ఏం పరిస్థితి ఉంటుందోననే భయం పట్టుకున్నది. తడిసిన వడ్లను కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ఉంది.

ఇలాంటి కష్టాల వల్ల సన్నకారు రైతుల నడ్డి విరుగుతోంది. ఎప్పుడు కొనుగోలు చేస్తారోనన్న ఎదురుచూపులకే రోజులు గడిచిపోతున్నాయి. ఎప్పుడు వానొస్తదో తెలియక భయంతో బతుకుతున్నారు. ముఖ్యంగా లారీలు రావడం లేదని ధాన్యం తరలించడం లేదు. చాలాచోట్ల కడుపు మండిన రైతులు రోడ్డెక్కుతున్నరు. తెచ్చిన ధాన్యం కాంటా వేసి, లారీల్లో తరలించే ఏర్పాట్లు చేస్తే ఈ దుస్థితి రాదు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఒకటి,రెండు రోజుల్లో అన్‌లోడ్ చేయించేలా చర్యలు తీసుకోవాలి. లారీలు, హమాలీల కొరత కారణంగా రవాణాలో జాప్యం జరుగుతున్నది. ప్రజాప్రతినిధులు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు. ధాన్యం అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులను పాలకపక్ష నేతలు పరామర్శించడం లేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు. వర్షం పడితే ధాన్యం తడిసిపోతుంది. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో తూకం వేయకపోవడంతో ఎండలో ఆరబోస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తూకం వేసిన గన్నీ బస్తాలు ఉండటం లేదు. లారీలు సకాలంలో రావడం లేదు. దీంతో ధాన్యం మిల్లులకు తరలించే వరకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. లారీల సమస్య తీవ్రంగా ఉన్నదని, అదనంగా డబ్బులు ఇవ్వాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు చెప్తున్నారు. ఈ యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లలో అడుగడుగునా రవాణా కష్టాలు నిత్యం ఎదురవుతున్నాయి.

హమాలీలు అందుబాటులో లేకపోవడంతో పాటుగా లారీల కొరత వేధిస్తుండటంతో కల్లాల్లో ధాన్యం నిలిచి పోతుంది. రోజుల తరబడి వేచి చూస్తే కానీ ధాన్యం అమ్ముకునే పరిస్థితి లేకుండా పోయింది. దొడ్డు ధాన్యాన్ని దించుకునేందుకు రైస్ మిల్లర్లు తీవ్రంగా సతాయిస్తున్నారు. నాలుగైదు కిలోలు తరుగు పేరిట దోచేస్తున్నారు. లేదంటే లారీల్లోని ధాన్యం సంచులు దించుకునేందుకు ససేమిరా అంటున్నారు. లారీల యజమానులు సైతం సంచికి రూ.4వరకు వసూళ్లకు పాల్పడుతున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైస్ మిల్లర్లకు తోడుగా పీఏసీఎస్ సెంటర్లలో సహకార సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. రైతులను నిలువునా ముంచేస్తున్నారు. ధాన్యం తరలించడంలో జాప్యం జరుగుతుండటం తో రైతులు రోడ్డు ఎక్కి ఆందోళనలు చేయాల్సి వస్తోంది. ఎక్కడ చూసినా గన్నీ సంచులు లేవని, లారీలు వస్తలేవని మక్కలు కాంటా వేస్తలేరని రైతులు వాపోతున్నారు. కాంటా పెట్టాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. గన్నీ సంచులు లేవు మీరే కొనుక్కోవాలని అంటున్నారు. రైతులకు ఇది జీవన్మరణ సమస్యగా మారింది. ప్రభుత్వం వెంటనే దీనిపై దృష్టి సారించాలి. కలెక్టర్లు కూడా పెద్దగా పట్టించుకోవడం లేదని పరిస్థితులు చెబుతున్నాయి. ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారన్నది పాలకుల చిత్తశుద్ధిపై ఆధారపడి ఉంది.

# పెరుగుతున్న ఎండల తీవ్రత

## వడదెబ్బతో భూపాలపల్లిలో నలుగురు మృతి

**వరంగల్, మే 22 :** తెలంగాణలో ఎండలు రోజురోజుకీ మరింత తీవ్రరూపం దాల్చుతున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నిప్పులకొలిమిలా మారింది. భూపాలపల్లిలో వడదెబ్బతో ఒక్కరోజే నలుగురు మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. రేగొండ మండలం భాగిర్తిపేటకు చెందిన యాకూబ్(45), మొగుళ్లపల్లి మండలం పోతుగల్లుకు చెందిన సక్కమ్మ(59), చిట్యాల మండలం చల్లగరిగేకు చెందిన పోషయ్య, కాటారం మండలం శంకరంపల్లికి చెందిన సమ్మక్క(65) వడదెబ్బ బారినపడి ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఒక్కరోజే 22 మంది వడదెబ్బతో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే తొమ్మిది మంది వడదెబ్బ బారినపడి మరణించడం ఆందోళన కలిగిస్తోంది. భానుడి భగభగలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్నం సమయంలో బయటకు రావడానికి కూడా ప్రజలు భయపడుతున్నారు. అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ మరణాలు కూడా పెరుగుతున్నాయి. తీవ్రమైన ఎండలతో చిన్నపిల్లలు, వృద్ధులు, బయట పనులు చేసే కార్మికులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు. నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లొద్దని హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరమని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.



# మక్క రైతుల బొక్క బోర్లా

## కొనుగోళ్లు లేక నానా తంటాలు

**నిజామాబాద్, మే 22 :** నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో మక్కలు, జొన్న రైతుల పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో జరగాల్సిన కొనుగోళ్లు ముందుకు కదలడం లేదు. అనుమతులు రాకపోవడంతో కొనుగోళ్ల ప్రక్రియనే చేపట్టలేదు. మే 20 నుంచి జొన్న కొనుగోళ్లకు మార్క్‌ఫెడ్ ఏర్పాటు చేసింది. ఇప్పటికే మార్కెట్ యార్డుల్లో నెలల తరబడి పంట ఉత్పత్తులతో రైతులు పడిగాపులు కాస్తూ వేచి చూస్తున్నారు. మక్క రైతుల పరిస్థితి దయనీయంగానే చేరింది. కొనుగోళ్లు తూతూ మంత్రంగా చేపట్టి చేతులు ఎత్తేశారు. రూ.2400 కనీస మద్ధతు ధర అన్నది ఎక్కడా అమలు కావడం లేదు. మక్క రైతులు బాధలకు ప్రభుత్వం స్పందించడం లేదు. మార్క్‌ఫెడ్ అధికార యంత్రాంగం చేతులు ఎత్తేసినట్లే కనిపిస్తోంది. కొనుగోళ్ల విషయంపై మౌనం పాటిస్తోంది. ప్రైవేటు కొనుగోళ్లు మినహాయించగా 8లక్షల 65వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 6లక్షల 29వేల 915 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని సేకరించారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 739 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.అన్ని చోట్ల కేంద్రాలను తెరిచారు. ప్రస్తుతం 653 చోట్ల కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. 86 చోట్ల కొనుగోళ్లు పూర్తయ్యాయి. కామారెడ్డి జిల్లాలో 5లక్షల 11వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు టార్గెట్ పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 3లక్షల 14వేల 589 మెట్రిక్ టన్నులు సేకరించారు. 42వేల 225 మంది రైతుల నుంచి రూ.751.55 కోట్లు చెల్లింపులు పూర్తి చేశారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 414 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించారు. అన్ని చోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా 329 కేంద్రాల్లో ప్రస్తుతం కొనుగోళ్లు జరుగుతున్నాయి. 67 చోట్ల కొనుగోళ్లు పూర్తి కావడంతో మూసేశారు. ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం తప్ప కొనుగోళ్లు జరగక రైతులు కల్లాలవద్దనే పడిగాపులు పడుతున్నారు. కొన్నిచోట్ల ధాన్యం తూకం వేసి మూడు రోజులైనా, లారీలు వస్తలేవని సంచులు తీసుకుని పోవడం లేదు. తూకం వేసిన బస్తాలు ఎండల్లోనే ఎండిపోతున్నాయి. డ్రైవర్లకు రూ.2 ఇస్తేనే లారీలు వస్తాయని చెబితే దానికీ ఒప్పుకున్న రైతులు అందుకు కూడా సరే అంటున్నారు.. అయినా లారీలు వస్తలేవని అంటున్నారు.



# విశాఖలో హోంగార్డు ఆరోగ్య బీమా సహాయ కేంద్రం

## లాంఛనంగా ప్రారంభించిన హోంమంత్రి అనిత

**విశాఖపట్నం, మే 22 :** విశాఖలో హోంగార్డు ఆరోగ్య బీమా సహాయ కేంద్రం శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొని కేంద్రాన్ని ప్రారంభించారు. దేశంలోనే మొదటిసారిగా హోం గార్డులకు ప్రత్యేక ఆరోగ్య బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం అందిస్తోంది. సుమారు రూ.33 లక్షల వరకు బీమా కవరేజ్‌ను పొందవచ్చు. హోంమంత్రి అనిత ప్రోత్సాహంతో మొదటి విడతగా 975 మంది హోంగార్డులకు ఆరోగ్య బీమాను అందించనున్నారు. ఈ బీమా పథకం కింద భర్త, భార్య, ఇద్దరు పిల్లల వరకు కవరేజ్ ఉంటుంది. ఈ సందర్భంగా హోం మినిస్టర్ అనిత మాట్లాడుతూ.. పోలీసు వారికి వర్తించే ఆరోగ్య భద్రత.. హోంగార్డులకు వర్తించకపోవడం, వారి వేతనాలు తక్కువగా ఉండటం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఏడాది రూ.3 లక్షల నుంచి రూ.33 లక్షల వరకు ఆరోగ్య బీమా సౌకర్యం అందుబాటులో ఉంటుందని ప్రకటించారు. దీని ద్వారా సుమారు 3,140 మంది లబ్ది పొందనున్నారని తెలిపారు. హోంగార్డుల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పూర్తి ఉచితంగా ఈ బీమా సదుపాయాన్ని అందిస్తున్నామని తెలిపా రు. విధుల్లో మరణించిన హోంగార్డుల కుటుంబాలకు తిరిగి ఉద్యోగం కల్పించే పరిస్థితి లేనందున.. ఆ కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా ఈ ఆరోగ్య బీమా ఎంతో సహాయ పడుతుందని హోం మంత్రి అనిత వివరించారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

- వ్యవసాయాధార పరిశ్రమలకు రుణాలు పెంచాలి
- సంప్రదాయ వ్యవసాయ రునాలకే పరిమితం కారాదు
- బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల సూచన



**హైదరాబాద్, మే 22 :** తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో బ్యాంకులు చురుకైన భాగస్వాములు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. బ్యాంకర్లు కేవలం సాంప్రదాయ పంట రుణాలకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రుణాల పంపిణీని భారీగా పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గ్రామీణ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయమని, ఈ అవకాశాన్ని బ్యాంకులు ఉపయోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణలో క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తి రికార్డు స్థాయిలో 130.78 శాతం నమోదు కావడం గొప్ప విశేషం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బ్యాంక్ డిపాజిట్లు రూ.9.43 లక్షల కోట్లుగా ఉంటే, అడ్వాన్సులు (రుణాలు) రూ.12.33 లక్షల కోట్లకు చేరాయి. వ్యవసాయ రంగానికి రుణాల పంపిణీలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించింది. నిర్ణీత లక్ష్యం కంటే ఎక్కువగా 102 శాతం ప్రగతిని నమోదు చేయడం హర్షణీయం. రాష్ట్రంలో పంట రుణాల పంపిణీ రూ.75,486 కోట్లకు చేరిందని, వ్యవసాయ రంగానికి మొత్తంగా రూ.1.68 లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు అందజేశాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రుణ సంస్కృతి తిరిగి పునరుద్ధరించబడింది. ప్రభుత్వ నిర్ణయాల వల్ల బ్యాంకులలో వ్యవసాయ నిరర్ధక ఆస్తులు 5.23 శాతం నుంచి 4.71 శాతానికి తగ్గాయి. తెలంగాణలో ఉద్యానవన రంగంతో పాటు ఆయిల్ పామ్ సాగుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని మంత్రి అన్నారు. ఈ రంగాలకు బ్యాంకులు పెద్దపీట వేయాలి. పంట నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, సైలోల నిర్మాణానికి బ్యాంకులు ఉదారంగా రుణాలు ఇవ్వాలి. అలాగే రాష్ట్రంలో ఉన్న దాదాపు వెయ్యి రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు తగిన ఆర్థిక మద్దతు అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉంది. వ్యవసాయాన్ని ఆధునికీకరించేం దుకు, యాంత్రీకరణను ప్రోత్సహించేం దుకు గానూ ప్రభుత్వం రూ.147.91 కోట్ల బ్జడెట్‌ను కేటాయించింది. కౌలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పంట రుణాలు అందేలా బ్యాంకులు బాధ్యత తీసుకోవాలి. వీటితో పాటూ పర్యావరణ హితమైన సోలార్ వ్యవసాయం, మైక్రో ఇరిగేషన్ పద్ధతులకు రుణ సదుపాయాన్ని గణనీయంగా పెంచాలని మంత్రి తెలిపారు.



# ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం

- బిఆర్ఎస్ రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం
- మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరిక

**హైదరాబాద్, మే 22 :** బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి.. కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీకి మాత్రమే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉందని వెల్లడించారు. ఫార్మా సిటీని కొనసాగిస్తామని ఓ వైపు కోర్టుకు చెబుతూ.. రేవంత్ ప్రభుత్వం జిమ్మిక్కు చేస్తోందని విమర్శించారు. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా కనీస సౌకర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 75శాతం ఫార్మా సిటీ ఉండి... మిగతా 25శాతం మిగతావి ఉండాలని అన్నారు. కానీ..75శాతం మిగతా వ్యాపారం చేసి.. కేవలం 25శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారని విమర్శించారు. ఇది చట్ట ప్రకారం చెల్లదన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని మాజీ మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని.. ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తామని స్పష్టం చేశారు. 'ఇది నా మాట కాదు.. పార్లమెంట్ చట్టం. ఫార్మా సిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని మేము ప్రారంభించాం. మన దగ్గర నుంచి ఒక్క ఫార్మా కంపెనీ బయటికి వెళ్లొద్దని చేశాం. ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయింది. లాస్ట్ వన్ ఇయర్ ఎలక్షన్ ఉంటుంది. రేవంత్ సర్కార్ ఏమీ చేయలేదు. భూములు పంచి పెడితే బ్యాక్ ఎండ్ ఏదో లబ్ది పొందాలని ఎలాన్ చేశారు. ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే బీఆర్ఎస్‌కు పేరు వస్తుందని ఇలా చేశారు.



# వివాదంగా త్రిభాషా విధానం

- మూడు భాషలు తప్పనిసరి చేయడంపై సవాల్
- సుప్రీంలో ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు

**న్యూఢిల్లీ, మే 22 :** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తొమ్మిదో తరగతి విద్యార్థులకు మూడు భాషల బోధనను తప్పనిసరి చేస్తూ తీసుకువచ్చిన నూతన విద్యా విధానం ఇప్పుడు న్యాయ వివాదానికి దారితీసింది. బోర్డు తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల తరఫున దాఖలైన ఈ పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం విచారణకు స్వీకరించింది. ఈ వ్యవహారాన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ప్రస్తావించారు. విద్యా సంవత్సరం మధ్యలో అకస్మాత్తుగా తొమ్మిదో తరగతి నుంచి మూడు భాషలను తప్పనిసరి చేయడం వల్ల విద్యార్థులపై తీవ్రమైన మానసిక, విద్యాపరమైన భారం పడుతుందని రోహత్గి కోర్టుకు వివరించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా విధానానికి ఇది పూర్తిగా భిన్నంగా ఉందని, దీనివల్ల అటు విద్యార్థుల్లో, ఇటు విద్యాసంస్థల్లో తీవ్ర గందరగోళం నెలకొందని ఆయన పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై త్వరితగతిన విచారణ జరపాలని ఆయన ధర్మాసనాన్ని అభ్యర్థించారు. జాతీయ విద్యా విధానం సిఫార్సుల మేరకు సీబీఎస్ఈ విద్యా చట్రంలో మార్పులు చేస్తూ,9, 10 తరగతుల్లో విద్యార్థులు కచ్చితంగా మూడు భాషలను అందులో రెండు భారతీయ భాషలను చదవాలనే నిబంధనను తీసుకు వచ్చింది. అయితే, తగిన ముందస్తు ప్రణాళిక లేకుండా, కోర్సుల మధ్యలో ఈ నిబంధనను రుద్దడం సమంజసం కాదని పిటిషనర్లు వాదిస్తున్నారు. ఈ వాదనలను పరిశీలించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం, ఈ పిటిషన్‌పై వచ్చే వారం సమగ్ర విచారణ జరిపేందుకు అంగీకారం తెలిపింది. ఈ విచారణపై దేశవ్యాప్తంగా ఉన్న సీబీఎస్ఈ పాఠశాలలు, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఉత్కంఠ నెలకొంది.



# ఉప్పల్ స్టేడియంలో చెలరేగిన సన్‌రైజర్స్

## నిర్ణీత 20 ఓవర్లలో 255 పరుగుల భారీ స్కోర్

హైదరాబాద్:ఐపీఎల్ 2026లో మరో భారీ స్కోర్ నమోదైంది. ఉప్పల్ వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో జరుగుతోన్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 255 పరుగులు చేసింది. ఆర్సీబీకి 256 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. హైదరాబాద్ బ్యాటర్ల ధాటికి ఆర్సీబీ బౌలర్లు పూర్తిగా చేతులెత్తేశారు. ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. అభిషేక్ శర్మ(56; 22 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్స్‌లు), ఇషాన్ కిషన్(79; 46 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లు), హెన్రిచ్ క్లాసెన్(51; 24 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. భారీ షాట్లతో బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఆఖరిలో వచ్చిన నితీశ్ కుమార్ రెడ్డి(29?; 12 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. ట్రావిస్ హెడ్(26) మరోసారి విఫలమయ్యాడు. ఆర్సీబీ బౌలర్లలో రసిక్ సలామ్ దార్ 2, సుయాశ్ శర్మ, కృనాల్ పాండ్య తలోక వికెట్ పడగొట్టారు.

# బీహార్‌కు ఓ జట్టు ఉండాల్సిందే

## వేదాంత ఛైర్మన్ అనిల్ అగర్వాల్



పాట్నా:ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నాడు. బిహార్‌కు చెందిన ఈ 15 ఏళ్ల కుర్రాడు సంచలన ఆటతో ఆకట్టుకుంటున్నాడు. ఇలాంటి ఆటగాడు వచ్చిన బిహార్‌కూ ఓ ఐపీఎల్ జట్టు ఉండాలని బిలియనీర్ అనిల్ అగర్వాల్ వెల్లడించారు. భారత్‌లోనే అతిపెద్ద కార్పొరేట్ సంస్థల్లో ఒకటైన వేదాంతా గ్రూప్‌నకు ఆయన ఛైర్మన్. పట్నాలో 1954లో ఆయన జన్మించారు. సోషల్ మీడియా వేదికగా ఓ పోస్టు వైరల్‌గా మారింది. బిహార్ నుంచి అద్భుతమైన క్రికెటర్లు వస్తున్నారని అందులో పేర్కొన్నారు. 'ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మాదిరిగా బిహార్ కూడా అద్భుతమైన జట్టును కలిగి ఉండటానికి అర్హత ఉందని మీకు అనిపించడం లేదా? బిహార్ గడ్డ ఎంతో మంది నాణ్యమైన క్రికెటర్లను దేశానికి అందించింది. పట్నాలో జన్మించిన ఇషాన్ కిషన్ వన్డేల్లో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ సాధించాడు. సమస్తిపుర్ నుంచి వచ్చిన వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ అరంగేట్రంలోనే రికార్డులు సృష్టించాడు. సకిబ్ హుస్సేన్ (ఎస్ఆర్‌హెచ్) గోపాల్‌గంజ్‌లోని ఓ సాధారణ కుటుంబానికి చెందిన ప్లేయర్. ఇలాంటివన్నీ చూసినప్పుడు నాకు ఒకటే అనిపించేది. ఎందుకు క్రికెట్‌లో బిహార్‌కు గుర్తింపు రావడం లేదు? బిహార్ యువత ప్రతి రంగంలోనూ రాణించేలా అవకాశాలు కల్పించడం. మన క్రీడాకారులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహం అందించేలా చేయడం నా చిరకాల స్వప్నం. బిహార్ నుంచి వచ్చే జట్టు ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టుగా నిలుస్తుందన్న పూర్తి విశ్వాసం నాకుంది' అని అనిల్ అగర్వాల్ పోస్టు పెట్టారు. నాలుగేళ్ల కిందట రెండు ఫ్రాంచైజీలు అదనంగా వచ్చిన సంగతి తెలిసిందే.

# ఐపిఎల్‌కు విజయ్ శంకర్ టాటా

ముంబై:టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ విజయ్ శంకర్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. దేశీయ క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌కు కూడా వీడ్కోలు పలుకుతున్నట్లు శుక్రవారం అధికారికంగా ప్రకటించాడు. ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన బీసీసీఐ, ఫ్యాన్స్, భారత క్రికెట్ జట్టుకు ధన్యవాదాలు తెలిపాడు. కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించాడు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. 'క్రికెటే నా జీవితం. పదేళ్ల వయసులో మొదలైన క్రికెట్ ప్రయాణం 25 ఏళ్ల తర్వాత ఈ స్థాయికి చేరింది. టీమిండియాలో ఆడే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలోనే అత్యంత గర్వకారణమైన క్షణం' అని పేర్కొన్నాడు. దేశవాళీ క్రికెట్‌లో తమిళనాడు తరఫున విజయ్ శంకర్ అద్భుత ప్రదర్శన చేశాడు. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌తో పాటు, మీడియం పేస్ బౌలింగ్‌తో జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు. ఈ నిలకడైన ఆటతీరే అతడికి జాతీయ జట్టులో చోటు సంపాందించి పెట్టింది. 2018లో శ్రీలంకలో జరిగిన నిదహాస్ ట్రోఫీ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేసిన శంకర్.. ఆ తర్వాత వన్డేల్లోనూ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. విజయ్ శంకర్ తన క్రికెట్ కెరీర్‌లో 12 వన్డేలు, 9 టీ20 మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం వహించాడు.

విజయ్ శంకర్ కెరీర్‌లో అత్యంత కీలకమైన ఘట్టం 2019 వన్డే ప్రపంచ కప్. అప్పట్లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అంబటి రాయుడును పక్కన పెట్టి మరీ సెలక్టర్లు విజయ్ శంకర్‌ను ప్రపంచ కప్ జట్టులోకి ఎంపిక చేశారు. ఆ సమయంలో చీఫ్ సెలక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్.. అతడిని 'త్రీ డైమెన్షనల్' ప్లేయర్‌గా అభివర్ణించాడు. అప్పట్లో ఆ మాట క్రీడా వర్గాల్లో పెద్ద సంచలనంగా మారింది. ఆ టోర్నీలో విజయ్ పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో వేసిన తొలి బంతికే వికెట్ తీసి రికార్డు సృష్టించాడు. అయితే ఆ తర్వాత కాలి వేలి గాయం కారణంగా టోర్నీ మధ్యలోనే నిష్క్రమించాల్సి వచ్చింది. ఆ తర్వాత జాతీయ జట్టులోనూ చోటు కోల్పోయాడు. ఐపీఎల్‌లో విజయ్ శంకర్ చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ముఖ్యంగా గుజరాత్ టైటాన్స్ జట్టు టైటిల్ గెలవడంలో, తర్వాతి సీజన్‌లో రన్నరప్‌గా నిలవడంలో విజయ్ శంకర్ కీలక పాత్ర పోషించాడు. ఆఖరిగా సీఎస్కే తరఫున ప్రాతినిధ్యం వహించాడు. కాగా ఈ సీజన్‌లో అతడిని ఎవరూ కొనుగోలు చేయలేదు. దేశీయ క్రికెట్‌లో కూడా విజయ్ శంకర్ ప్రదర్శన ఆకట్టుకునేలా సాగింది. 77 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 4,253 పరుగులు, 13 సెంచరీలు నమోదు చేయడంతో పాటు 43 వికెట్లు పడగొట్టాడు. లిస్ట్-ఏ, టీ20 ఫార్మాట్లలోనూ బ్యాట్, బంతితో తన ముద్ర వేశాడు. ఇప్పుడు అతని కొత్త ప్రయాణం ఎలా ఉండబోతోందో చూడాల్సి ఉంది.






## సూర్య కరుప్పు..
# రికార్డు కలెక్షన్లు




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న భారీ కంబ్యాక్ ఎట్టకేలకు నిజమైంది. గత కొంతకాలంగా సరైన కమర్షియల్ బ్లాక్‌బస్టర్ కోసం ఎదురుచూస్తున్న సూర్యకు తాజాగా వచ్చిన 'కరుప్పు' చిత్రం ఆ లోటును పూర్తిగా తీర్చేసినట్టు కనిపిస్తోంది. తెలుగులో 'వీర భద్రుడు' పేరుతో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన మొదటి వారం ముగిసేలోపే ఈ సినిమా రికార్డు స్థాయి కలెక్షన్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. సాధారణంగా పెద్ద సినిమాలు మొదటి వారంలో భారీ వసూళ్లు నమోదు చేయడం కొత్త విషయం కాదు. కానీ 'కరుప్పు' సాధించిన నంబర్లు మాత్రం ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం కేవలం ఏడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల మార్క్‌ను దాటేసి మొత్తం రూ.207 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. దీంతో ఇది సూర్య కెరీర్‌లో ఇప్పటివరకు వచ్చిన చిత్రాల్లో అత్యంత వేగంగా భారీ వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచిందని సినీ వర్గాలు చెబుతున్నాయి.
ఇప్పటివరకు సూర్య కెరీర్‌లో ఎన్నో హిట్ చిత్రాలు వచ్చినా, ఈ స్థాయిలో భారీ ఓపెనింగ్స్‌తో పాటు స్థిరమైన వసూళ్లు రావడం అభిమానులను మరింత ఆనందంలో ముంచెత్తుతోంది. ముఖ్యంగా తమిళనాడులో సినిమా అద్భుతమైన రన్ కొనసాగిస్తుండగా, తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, కేరళతో పాటు ఓవర్సీస్ మార్కెట్లలో కూడా మంచి స్పందన లభిస్తోంది. వీకెండ్ తర్వాత కూడా వసూళ్లు బలంగా కొనసాగడం సినిమాకు ఉన్న బలమైన మౌత్ టాక్‌ను సూచిస్తోంది. ఇప్పుడు ట్రేడ్ విశ్లేషకుల దృష్టి మొత్తం సినిమా తదుపరి లక్ష్యంపై పడింది. ప్రస్తుతం 'కరుప్పు' రూ.300 కోట్ల గ్రాస్ మార్క్ వైపు దూసుకెళ్తోందని వారు అంచనా వేస్తున్నారు. ఇదే స్పీడ్ కొనసాగితే సూర్య కెరీర్‌లోనే కాదు, కోలీవుడ్‌లో కూడా మరో భారీ గ్రాసర్‌గా ఈ చిత్రం చరిత్ర సృష్టించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు

## పెద్ది నుంచి హెల్లల్లల్లో..సాంగ్ ప్రోమో విడుదల

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది' పై రోజురోజుకీ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ క్రీడా ప్రధాన కథా చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలను చిత్రబృందం వేగవంతం చేసింది. రేపు భోపాల్‌లో భారీ స్థాయిలో సంగీత వేడుక జరగనున్న నేపథ్యంలో చిత్రబృందం అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చింది. సినిమాలోని ప్రత్యేక గీతం 'హెల్లల్లలో' అనే పాటకి సంబంధించిన ప్రోమో విడుదల చేశారు. ఇందులో రామ్ చరణ్, శృతి హాసన్ స్టెప్పులకి ఫ్యాన్స్‌కి మాంచి కిక్ ఇచ్చాయి. ఫుల్ సాంగ్ మార్చి 23న రానుంది. ఈ పాటకు ప్రముఖ గేయరచయిత అనంత శ్రీరామ్ సాహిత్యం అందించగా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ సంగీతాన్ని సమకూర్చారు. ఆయన సంగీతం అంటేనే ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆసక్తి ఉంటుంది. అందులోనూ ఇది ప్రత్యేక గీతం కావడంతో ఈ పాటపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రేపు జరగనున్న సంగీత వేడుకలో ఈ పాటను అధికారికంగా విడుదల చేయనున్నారు. ఈ పాటలో ఇంకో కథానాయిక కూడా కనిపించనున్నట్లు సామాజిక మాధ్యమాల్లో చర్చ నడుస్తోంది. అయితే ఆమె ఎవరు అన్న విషయం మాత్రం చిత్రబృందం ఇంకా రహస్యంగానే ఉంచింది. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. భారీ

## కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్



సందడిగా జరిగే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఐశ్వర్యారాయ్ ఎప్పుడూ హైలైట్‌గా నిలుస్తుంటారు. అయితే ఈసారి ఆమె ఈ వేడుకకు హాజరుకావడం లేదంటూ కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. వీటికి చెక్ పెడుతూ ఈ బ్యూటీ తన కుమార్తెతో కలిసి ఫ్రాన్స్‌కు బయల్దేరారు. దీంతో కేన్స్‌లో చివరిరోజు ఐశ్వర్య సందడి చేయనున్నట్లు తెలుస్తోంది. ఒక ప్రముఖ బ్రాండ్ తరఫున ప్రతి ఏటా కేన్స్ రెడ్ కార్పెట్‌పై హొయలొలికించే ఐశ్వర్య ఈసారి ప్రచార చిత్రాల్లో కనిపించకపోవడంతో రూమర్స్ మొదలయ్యాయి. ఆమెకు బదులుగా ఈసారి బాలీవుడ్ నటి అలియా వెళ్లారంటూ కథనాలు వచ్చాయి.
దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. తాజాగా ఆమె ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో కనిపించడంతో వాళ్లు సంబరపడుతున్నారు. ఈసారి ఈ కేన్స్ క్వీన్ ఎలాంటి లుక్స్‌తో మెస్మరైజ్ చేయనున్నారో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొదటిసారి 2002లో కేన్స్‌కు వెళ్లిన ఐష్.. అప్పటినుంచి ప్రతి ఏడాది తన ప్రత్యేకమైన దుస్తులతో మెరుస్తూనే ఉన్నారు. గతేడాది కూడా భారతీయత ఉట్టిపడేలా చీరతో వచ్చిన ఆమె.. నుదుటిన సింధూరంతో అందరి దృష్టిని ఆకర్షించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు కేన్స్

# కంగనా మెడలో నల్లపూసల గొలుసు
## మరోమారు వార్తల్లో కంగనా రనౌత్



బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ నటి, రాజకీయ నాయకురాలు కంగనా రనౌత్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. అయితే ఈసారి ఆమె సినిమా, రాజకీయ వ్యాఖ్యలు లేదా వివాదాల కారణంగా కాదు. ఒక చిన్న వీడియో క్లిప్ కారణంగా ఆమె పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది. గురువారం సాయంత్రం నుంచి కంగనాకు సంబంధించిన ఓ వీడియో ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతుండగా, అది అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. వైరల్ అవుతున్న ఆ వీడియోలో కంగనా తన వ్యక్తిగత భద్రతా సిబ్బందితో కలిసి ఒక ప్రాంతం నుంచి బయటకు వస్తూ కనిపించింది. ఆమె ఎప్పటిలాగే సింపుల్‌గా, హుందాగా కనిపించినప్పటికీ అందరి దృష్టిని ఆకర్షించిన అంశం మాత్రం ఆమె మెడలో కనిపించిన నల్లపూసల గొలుసు ఇప్పుడు చర్చకు దారితీసింది. సాధారణంగా హిందూ సంప్రదాయంలో వివాహిత మహిళలు ధరించే ఈ మంగళసూత్రం కంగనా మెడలో కనిపించడంతో నెటిజన్లు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.కంగనా ఇప్పటివరకు తన పెళ్లికి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అంతేకాకుండా గతంలో కూడా ఆమె తన వ్యక్తిగత జీవితాన్ని చాలా ప్రైవేట్‌గా ఉంచారు. ఈ నేపథ్యంలో అకస్మాత్తుగా మంగళసూత్రంతో కనిపించడం ఇప్పుడు అనేక ప్రశ్నలకు దారితీసింది. వీడియో సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫామ్‌లలో వైరల్ కావడంతో కామెంట్ల వరద మొదలైంది. 'కంగనా ఎవరికీ చెప్పకుండా పెళ్లి చేసుకుందా?', 'సీక్రెట్ వెడ్డింగ్ జరిగిపోయిందా?', 'మెడలో ఉన్న మంగళసూత్రం వెనుక అసలు కారణం ఏమిటి?' అంటూ నెటిజన్లు వరుస ప్రశ్నలు వేస్తున్నారు. మరికొందరు మాత్రం ఇది ఏదైనా సినిమా షూటింగ్ కోసం లేదా ఫోటోషూట్‌లో భాగంగా ధరించి ఉండొచ్చని అభిప్రాయపడుతున్నారు.

# వినాయక చవితికి జైలర్-2 ?



'టైగర్ కా హుకుం'.. అంటూ ముత్తువేల్ పాండియన్‌గా మరోమారు బాక్సాఫీస్ బరిలో సందడి చేయనున్నారు కథానాయకుడు రజనీకాంత్. ఆయన 'జైలర్'లో ఇదే పాత్రతో అందర్నీ అలరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ విజయవంతమైన సినిమాకి కొనసాగింపుగా 'జైలర్ 2' సిద్ధమైంది. నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని సన్‌పిక్చర్స్ సంస్థ నిర్మించింది. మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్ తదితరులు ప్రత్యేక పాత్రలు పోషించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాని వినాయక చవితి సందర్భంగా సెప్టెంబరు రెండో వారంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. దీని కోసం రెండు తేదీల్ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనికి తగ్గట్లే ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్ని వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే విడుదల తేదీపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది. ఈ యాక్షన్ థ్రిల్లర్ చిత్రానికి అనిరుధ్ సంగీతమందిస్తుండగా.. విజయ్ కార్తిక్ కన్నన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు.




# ఓటిటిలోకి మోహన్ లాల్, మమ్ముట్టిల పేట్రియాట్




మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన ఇద్దరు అగ్ర కథానాయకులు మమ్ముట్టి, మోహన్‌లాల్ కలిసి నటించిన భారీ మల్టీస్టారర్ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'పేట్రియాట్' ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. మహేష్ నారాయణన్ దర్శకత్వంలో పొలిటికల్ అండ్ స్పై థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం దేశవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ క్రమంలోనే థియేటర్లలో విడుదలైన కొన్ని వారాలకే ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ జీ5 ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకోగా.. జూన్ 5 నుంచి ఈ సినిమాను డిజిటల్ ఎ÷-లాట్‌ఫారమ్‌లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు జీ5 వెల్లడించింది.
మలయాళంతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఈ చిత్రం ఒకేసారి స్ట్రీమింగ్ కానుంది. మమ్ముట్టి, మోహన్‌లాల్ చాలా కాలం తర్వాత స్క్రీన్ షేర్ చేసుకోవడం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవగా, ఇందులో ఫహాద్ ఫాజిల్ ప్రధాన విలన్ పాత్రలో నటించారు. నయనతార, కుంచాకో బోబన్, రేవతి వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. నేషనల్ సెక్యూరిటీ, ప్రభుత్వ నిఘా నెట్‌వర్క్ మరియు అంతర్జాతీయ కుట్రల చుట్టూ సాగే ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాను థియేటర్లలో మిస్ అయిన వారు జూన్ 5 నుండి జీ5లో వీక్షించవచ్చు.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.